Visakha
Samacharam
MINI
FUNCTION HALL
@100P/5K
99487 49799

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 78 విశాఖపట్నం, 30 డిశంబరు 2023 శనివారం E-mail : vspnews@gmail.com,పేజీలు : 8 వెల : రూ.2.00

Site For Sale
4000 Sq. Yards
Site with mango tope in Madhurawada I.T.SEZ is for sale. East side 80 feet Road & West side 40 feet Road.
Cell : 8247526179

విద్యార్థుల తల్లుల ఖాతాల్లో అమ్మ ఒడి జమ

జగనన్న విద్యా దీవెన నిధులను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విడుదల చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ బ్యాంక్ అకౌంట్లలోకి నేరుగా జమ చేశారు. జులై-సెప్టెంబర్ 2023 త్రైమాసికానికి రూ.584 కోట్లను, 8,09,039 మంది విద్యార్థులకు అందించారు.

నిధులు విడుదల చేసిన అనంతరం సీఎం జగన్ మాట్లాడుతూ.. విదేశాల్లో ఉన్న ఏపీ విద్యార్థులు కూడా చదివేందుకు ప్రభుత్వమే అప్పికంగా అండగా నిలుస్తోందన్నారు. తద్వారా విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో అత్యున్నత ప్రమాణాలతో చదువుకోగలుగుతున్నారనీ, ఈ పథకం ద్వారా 400 మంది చదువుకుంటున్నారని చెప్పుకొచ్చారు. ప్రపంచ ప్రఖ్యాత యూనివర్శిటీల్లో చదివేవారు భవిష్యత్తులో మిగతా వారిని అభివృద్ధిలోకి తీసుకొస్తారని సీఎం జగన్ ఆకాంక్షించారు. ఇలాంటి మార్పులు మార్పులు వైద్య, వ్యవసాయ, మహిళా సాధికారత, సామాజిక న్యాయం, పరిపాలనా సంస్కరణల్లో కనిపిస్తున్నాయని సీఎం జగన్ అన్నారు. ఇలాంటి మంచి మార్పులు లేవడాన్ని గర్వంగా భావిస్తున్నామని తెలిపిన ఆయన.. గతంలో ఎవరూ ఎప్పుడూ ఇలాంటి ఆలోచన చెయ్యలేదని అన్నారు. గత టీడీపీ పాలనలో చంద్రబాబు చేసిందేమీ లేదన్న సీఎం జగన్, ఈ మార్పులు మీ జగన్ చేయగలుగుతున్నారని చెప్పుకొచ్చారు.

ఇక టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిపై సైతం సీఎం విరుచుకుపడ్డారు. 14 ఏళ్లు

(మిగతా 2లో)

గేమ్స్ ఫెస్ట్ ప్రారంభించిన కలెక్టర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున సూచించారు. క్రీడల ద్వారా శారీరక సౌష్ఠం పెరుగుతుందని, మానసిక ఉల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు. విద్య ఎంత అవసరమో క్రీడలు కూడా అంతే అవసరమని క్రమం తప్పకుండా క్రీడా సాధన చేయాలని సూచించారు. మంచి ఆహారం తీసుకోవాలని, తరచూ నీరు తాగాలని అప్పుడే బుద్ధి చక్కగా పని చేస్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించాలని హితవు పలికారు. పిల్లల్ని సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలని చెప్పారు. విశాఖ వ్యాలీ స్కూల్లో స్ఫూర్తి సేంట

శుక్రవారం నిర్వహించిన గేమ్స్ ఫెస్ట్2023-24ను జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో పాటు క్రీడా జ్యోతిని పట్టుకొని అందరిలో ఉత్సాహం నింపారు. పాఠశాల బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ తో కలిసి శాంతికపోతాలను ఎగుర వేశారు.

కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో నూతనంగా అందుబాటులోకి తీసుకొచ్చిన విలువిద్య కేంద్రాన్ని కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు.

(మిగతా 2లో)

స్థాయీ సంఘం సమావేశంలో అన్ని పనులకూ ఆమోదం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘం సమావేశం శుక్రవారం స్థాండింగ్ కమిటీ చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన స్థాయి సంఘ సభ్యులతో జివిఎంసి స్థాయి సంఘం సమావేశ మందిరములో నిర్వహించడమైనది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం పొందుపరిచిన అజెండాలో 52 అంశాలతో పాటు టేబుల్ అజెండాలో 03 అంశాలు పొందుపరచగా మొత్తంగా 55 అంశాలను స్థాయి సంఘ సభ్యులు చర్చించి అన్ని అంశాలను ఆమోదించడమైనదని చైర్ పర్సన్ తెలిపారు. అలాగే ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి సుమారు రూ.256.60 కోట్లు అభివృద్ధి పనులకు, ప్రజా ఆరోగ్య విభాగానికి సంబంధించి పలు కార్యక్రమాలకు, అదనపు కార్మికులను తాత్కాలికంగా సేవలు వినియోగించుకొనుటకు, ఇతర కార్యక్రమములకొరకు సుమారు రూ.142.72 కోట్లు రెవెన్యూ విభాగానికి సంబంధించి లీజులు పొడిగింపు మొదలైన అంశాలతో కలిపి మొత్తం 55 అంశాలను సభ్యులు ఆమోదించడమైనదన్నారు.

(మిగతా 2లో)

ఈనెల 31న జిల్లాలో పశు సంవర్ధక సహాయక పరీక్ష

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పశు సంవర్ధక సహాయకులు పోస్టుల పరీక్షను సమర్థవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ కె.యస్. విశ్వనాథన్ అన్నారు. పరీక్షలు సక్రమ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో పశు సంవర్ధక

(మిగతా 2లో)

ప్రత్యేక హోదాయే లక్ష్యంగా జై భారత్

ఏపీలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. ప్రధాన పార్టీలతో పాటుగా కొత్త పార్టీల వ్యూహాలు..కార్యాచరణ ఆసక్తిని పెంచుతున్నాయి. వైసీపీని ఓడించేందుకు టీడీపీ, జనసేన ఒక్కటయ్యాయి. తన సంక్షేమం, సామాజిక న్యాయం మరో సారి అధికారం ఇస్తాయని జగన్ ధీమాగా ఉన్నారు. ఈ సమయంలోనే కొత్తగా పార్టీ ప్రకటించిన సీబీఐ మాజి జేడీ లక్ష్మీనారాయణ కీలక ప్రకటన చేసారు. మాజి జేడీ అడుగులు రాజకీయం గా ఎవరికి నష్టం చేస్తాయనే చర్చ మొదలైంది.

ప్రత్యేక హోదా లక్ష్యంగా

ఏపీలో జై భారత్ (ఎన్) పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ కీలక కార్యాచరణ ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకహోదాపై తమ పార్టీ పోరాటం చేస్తుందని పార్టీ ఆవిర్భావం సమయంలోనే మాజి జేడీ స్పష్టం చేసారు. ఇప్పుడు దీనికి కొనసాగింపుగా కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వడం కేంద్రం భాధ్యతని చెప్పారు. స్పెషల్ స్టేటస్ అధ్యాయం అయిపోయింది అంటున్నారు.. కాదు ఇప్పుడే మొదలైందని చెప్పుకొచ్చారు. పార్లమెంట్‌లో ఏపీకి హోదా ఐదేళ్లు కావాలని అప్పటి ప్రభుత్వం చెబితే... కాదు పదేళ్లు కావాలని బీజేపి చెప్పిన విషయాన్ని లక్ష్మీనారాయణ గుర్తు చేశారు.

మాజీ జేడీ నిర్ణయం

పార్లమెంట్‌లో ఇచ్చిన హామీలు అమలుచేయలేనప్పుడు ఇక పార్లమెంట్‌కు విలువేముంటుందని లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. ఎన్నికల కోసం మాత్రమే హోదా అంశాన్ని టీడీపీ, వైసీపీలు లేవనెత్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక హోదా సాధన కోసం బ్యాక్షీలు ధరించి పోరాటం

(మిగతా 2లో)

కొత్త సంవత్సర వేడుకలకు కఠిన నిబంధనలు : ఎస్పీ మురళీకృష్ణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కొత్త సంవత్సరం రోజు అర్ధరాత్రి ఒంటిగంట వరకు ఈవెంట్‌లు, కార్యక్రమాలు నిర్వహించబోవు హోటల్‌లు, క్లబ్‌ల నిర్వాహకులు ముందుగానే అనుమతి మంజూరు కోసం అనకాపల్లి జిల్లా ఎస్పీ కి దరఖాస్తు చేసుకోవాలి. అనుమతి తీసుకొని యెడల చట్టరీత్య చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కేపీ మురళీకృష్ణ తెలిపారు..ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సేఫ్టీ ఎన్హాన్స్మెంట్ చట్టం-2013 ప్రకారం నిర్వాహకులు బయటకులోపలికి వచ్చే మార్గాలలో పార్కింగ్ ప్రాంతాలలో ఖచ్చితంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.నిర్వాహకులు మేనేజ్మెంట్ వారు బాధ్యతగా వారు నిర్వహించబోవు కార్యక్రమాల వద్ద ట్రాఫిక్ మరియు భద్రత అదుపులో ఉండేందుకు తగు సిబ్బందిని వారే నియమించుకోవాలి.కార్యక్రమంలో వేయ దుస్తులు, చేసే నృత్యాలు, మాట్లాడే విధానాలు ఏటువంటి అశ్లీలత ఉండదని నిర్వాహకులు నిర్ధారించవాలి. ఏ ప్రదర్శనలోనూ అశ్లీలత నగ్నత్వం ఉండకూడదు.

నిర్వాహకులు డీజే స్పీకర్స్ యొక్క శబ్దంను 45 డిసిబెల్స్‌ను మించరాదు, సదరు విషయాన్ని ముందుగా నిర్ధారించాలి నిర్వాహకులు మేనేజ్మెంట్ వారు కార్యక్రమ వేదిక వద్ద ఎటువంటి బాణసంచా పేలుడు పదార్థాలు అనుమతించరాదు, సదరు విషయాన్ని కస్టమర్లకు ముందుగా హెచ్చరిస్తూ తెలియపరచాలి. సామర్థ్యానికి మించి పాస్‌లు/టికెట్లు/కూపన్‌లు మంజూరు చేయరాదని నిర్వాహకులు నిర్ధారించుకోవాలి, ఇది శాంతిభద్రతల సమస్యకు దారితీయవచ్చు.

ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం లేకుండా నిర్వాహకులు వేదికల వద్ద ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలి.

.వేదిక లోపల నిర్వాహకులు క్రమబద్ధతను నిర్వహిస్తూ ఏటువంటి గందరగోళం లేకుండా ఉంచాలి..బార్లలో ప్రత్యేకముగా దంపతులు/ జంటల కోసం నిర్వహించే కార్యక్రమాలలో మైనర్లను అనుమతించకూడదు.

ఎవరు కూడా డ్రగ్స్ లేదా నార్కోటిక్స్ మరియు సైకోట్రాపిక్ పదార్థాలను ఉపయోగించకూడదని ప్రోగ్రామ్‌ల నిర్వాహకులు ఖచ్చితంగా హెచ్చరించాలి మరియు మేనేజ్మెంట్‌లు వాటిని నిరోధించడంలో విఫలమైతే అది నిర్వహణ లోపంగా భావించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి. డ్రగ్స్ రహస్యంగా విక్రయించే పార్కింగ్ ప్రాంతాలు, ఇతర ప్రదేశాలపై నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. నిర్వాహకులు వారి కార్యక్రమ

(మిగతా 2లో)

ఒక్కరోజే దేశంలో 798 పాజిటివ్ కేసులు

భారతదేశంలో మళ్లీ కరోనా మహమ్మారి చాప కింద నీరులా విస్తరిస్తుంది. దేశంలో అనేక రాష్ట్రాలలో భారీగా కరోనా కేసులు నమోదవుతున్నాయి. ఇక తెలుగు రాష్ట్రాలలోనూ కరోనా కేసులు నమోదవుతున్న క్రమంలో ఆందోళన చోటు చేసుకుంది. కరోనా విస్తరిస్తున్న వేళ ప్రస్తుత పరిస్థితులు ఆందోళనను కలిగిస్తున్నాయి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రతీరోజూ కొత్తగా ఎన్నికైన కేసులు నమోదయ్యాయో లెక్కలు చెబుతోంది.

గత 24 గంటలలో భారతదేశంలో 798 పాజిటివ్ కేసులు వచ్చాయని పేర్కొంది. అంతేకాదు ప్రస్తుతం కరోనా మహమ్మారి కారణంగా మరణాలు కూడా సంభవిస్తున్నాయని వెల్లడించింది. ఒక రోజే కరోనా మహమ్మారి కారణంగా ఐదుగురు మృత్యువాత పడినట్టు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. కేరళలో ఇద్దరు, మహారాష్ట్ర, తమిళనాడు, పుదుచ్చేరిలో ఒక్కొక్కరు చొప్పున మృతి చెందారు.

ఇదిలా ఉంటే ప్రస్తుతం దేశంలో 4091 కరోనా యాక్టివ్ కేసులు ఉన్నాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటివరకు భారతదేశంలో 157 కరోనా కొత్త వేరియంట్ జె ఎన్ 1 కేసులు నమోదైనట్టు గా సమాచారం. అయితే రోజు రోజుకి కరోనా యాక్టివ్ కేసులు పెరుగుతున్న క్రమంలో ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

సామాజిక దూరాన్ని పాటించడం, మాస్కులు ధరించడం, చేతులను ఎప్పటికప్పుడు శానిటైజర్ చేసుకోవడం, గుంపులుగా ఉన్న ప్రదేశాలకు వెళ్లకుండా ఉండటం, ఒకవేళ వెళ్లిన తగిన జాగ్రత్తలు తీసుకోవడం చేస్తే కరోనా మహమ్మారి సోకదని చెబుతున్నారు. కరోనా మహమ్మారి బారి నుండి ప్రజలను కాపాడటానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో పాటు, ఎవరికి వారు ఆరోగ్యం పైన శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది.

కరోనా మహమ్మారిని పూర్తిగా తరిమి కొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది. ప్రభుత్వం కరోనా పట్ల జాగ్రత్త అని ఎంతగా అప్రమత్తం చేస్తున్నా ప్రజలలో

(మిగతా 2లో)

ప్రభుత్వ పథకాల అమలులో తలమానికం విజయనగరం

విజయనగరం: రాష్ట్రంలో ఏ ప్రభుత్వ పథకం, కార్యక్రమం అమలులోనైనా, విజయవంతం చేయడంలో మన జిల్లా కీలకంగా నిలుస్తుందని, ఏదైనా పథకం అమలులో వున్న లోటుపాట్లను సరిచేసి ముందుకు తీసుకువెళ్లడంలో తలమానికంగా నిలుస్తోందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. క్షేత్రస్థాయిలో ఆయా పథకాల అమలులో వున్న ఇబ్బందులను రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం ద్వారా రాష్ట్ర స్థాయిలో అన్ని జిల్లాలకు ఇది ప్రయోజనకరంగా వుంటోందన్నారు. అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం వల్ల ఆయా పథకాల అమలు సమర్థవంతంగా చేయగలుగుతున్నామని పేర్కొన్నారు. జిల్లాపరిషత్ సమావేశంలో శుక్రవారం పలు సమస్యలపై చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడారు. పార్వతీపురం జిల్లాలో ధాన్యం కొనుగోలు సమస్యలకు సంబంధించి ఇబ్బందులను రాష్ట్రస్థాయి అధికారులతో మాట్లాడి పరిష్కరించిన సందర్భంగా మంత్రి యీ విషయాలను పేర్కొన్నారు.

ఉమ్మడి జిల్లాలో ఇటీవలి తుఫాను వల్ల పాడైన, రంగుమారిన ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేవని, ఎక్కడైనా ఒకటి రెండు చోట్ల వుంటే వాటిని వెంటనే అధికారులు పరిష్కరించాలనిరాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశించారు. రంగుమారిన ధాన్యం 5శాతం వరకు వుంటే అనుమతిస్తారని, అంతకుమించి అధికశాతం వచ్చినపుడు ఆయా జిల్లాల పౌరసరఫరాల సంస్థ అధికారులు జోక్యం చేసుకుని రైతులకు నష్టం జరగకుండా ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో వైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన జెడ్పీ సర్వసభ్య సమావేశంలో మిగ్‌జాం తుఫాను కారణంగా విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో దెబ్బతిన్న, రంగుమారిన ధాన్యం కొనుగోలు

(మిగతా 2లో)

మండలాలకు ప్రత్యేకాధికారులు : కలెక్టర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సంక్లేమ పథకాల అమలుపై పర్యవేక్షణ, మరింత పటిష్టంగా అమలు చేసే నిమిత్తం ఆయా మండలాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు వివరాలను వెల్లడిస్తూ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్లేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేలా చర్యలు చేపట్టాలని, ఆయా సచివాలయాల పరిధిలో క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని, అవగాహన సదస్సులు నిర్వహించాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. రెండో దశ జగనన్న ఆరోగ్య సురక్ష, వైఎస్సార్ పింఛను కానుక, చేయూత, ఆసరా తదితర కార్యక్రమాల నిర్వహణ, అమలుపై సచివాలయ సిబ్బందితో స్థానికంగా సమావేశాలు నిర్వహించాలని, ప్రభుత్వ విధానాలను తెలపాలని సూచించారు. ఎప్పటికప్పుడు ప్రగతి నివేదికలను అందజేయాలని ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలోని 11 మండలాలకు వివిధ శాఖల ఉన్నతాధికారులను ప్రత్యేక అధికారులగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

వీరే మండలాల ప్రత్యేక అధికారులు

1. పద్మనాభం - జి. సూర్యప్రకాశ రావు - జిల్లా పౌర సరఫరాల అధికారి 2. భీమునిపట్నం - ఎస్. భాస్కర రెడ్డి - ఆర్డీవో, భీమిలి 3. ఆనందపురం - టి. సీతారామ్మూర్తి - ప్రత్యేక ఉప కలెక్టర్ 4. విశాఖపట్నం రూరల్ - జీవీఎంసీ రామమోహన్ రావు - ప్రత్యేక ఉప కలెక్టర్ 5. సీతమ్మధార - చక్రవర్తి - డీపీఓ, జీవీఎంసీ 6. మహారాణిపేట - చంద్రిక - డీపీవో, జీవీఎంసీ 7. గాజువాకపట్నం - పి. శేషశైలజ - ప్రత్యేక ఉప కలెక్టర్ 8. ములగాడ - టి. ప్రవీణ - జిల్లా కో-ఆపరేటివ్ అధికారి 9. గాజువాక - డి. లక్ష్మారెడ్డి - ఎస్టేట్ అధికారి, వీఎంఆర్డీఎ 10. పెదగంట్యాడ - వి. సన్యాసిరావు - అడిషనల్ కమిషనర్, జీవీఎంసీ 11. పెందుర్తి - డి. హుస్సేన్ సాహెబ్ - ఆర్డీవో, విశాఖపట్టణం.

ప్రజా పోరాటాలకు స్వేచ్ఛ లేకనే రాజీనామా

బీజేపీ సీనియర్ నేత తోట నగేష్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ పౌర గ్రంథాలయంలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యనిర్వహక సభ్యుడు తోట నగేష్ మాట్లాడారు. తాను కాంగ్రెస్ పార్టీలో ఎక్కువ కాలం పని చేసాను అన్నారు.

గతంలో విశాఖ ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పని చేశాను అన్నారు.

పాయకరావు పేట నియోజక వర్గంలో 2004 నుంచి ఇరిగేషన్ కింద 29 వేల ఎకరాలకు సాగు నీరు అందేలా కృషి చేశాను అని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే తొలి ఏసి నడుపుచుండు గల గ్రంథాలయం పాయకరావు పేట గ్రామంలో ఏర్పాటు చేసాము అని గుర్తు చేశారు. విశాఖ జిల్లాలో చెరకు రైతుల బకాయిల వసూళ్ళకు కృషి చేశాను అన్నారు.రాష్ట్రంలో బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మి నారాయణ హయాంలో 2019 సంవత్సరంలో బీజేపీ లో చేరాను అని తెలిపారు.

బీజేపీ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ప్రధాని మోడీ సభ పాసులు అమ్ముకున్నారు. అందుకే తాను ఆయన మీద ఫిర్యాదు చేశాను అన్నారు.

రాష్ట్రంలో బీజేపీ కి పొత్తు తప్పని సరి అని చెప్పారు.

పురందేశ్వరి హామీ తోనే తాను బీజేపీ లో కొనసాగుతున్నాను అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రయత్నాలు దారుణం. అధికార, ప్రతిపక్షాలు కూడా పోరాటం చేయడం లేదు అని దుయ్యబట్టారు. అనకాపల్లి కొత్త జిల్లా ఏర్పాటును వ్యతిరేకించడం జరిగింది నర్సీపట్నం కేంద్రంగా ఏ ఎస్ ఆర్ జిల్లా కావాలి అని అడిగాం అని గుర్తు చేశారు.

బీజేపీ రాష్ట్ర కమిటీలో నేతలకు సమ న్యాయం జరగలేదు.

రాష్ట్రంలో ప్రజల సమస్యల మీద బీజేపీ ఉద్యమం చేయడంలేదు అని పేర్కొన్నారు. అంగన్వాడీ సిబ్బంది సమ్మె మీద కూడా పోరాటం చేయలేని దుస్థితి లో వున్నాము.వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తే ఒక్కో నియోజక వర్గంలో 2,500 దాటి ఓట్లు రావు అని స్పష్టం చేశారు. బీజేపీ కోటరీ ఢిల్లీ లో కూర్చుని పనులు జరుపుకుంటాయి

అని ఆరోపించారు.

కేంద్రం రాష్ట్రానికి అన్ని ఇచ్చాము అంటున్నారు.

కనీసం ఉచిత గ్యాస్ పథకం కూడా ఇవ్వలేక పోతున్నామని ఆవేదన చెందుతున్నాం

అన్నారు. సుగర్ ఫ్యాక్టరీ లను కేంద్రం ఆదుకునే అవకాశం వుంది అయినా పట్టించుకోవడం లేదు అని విచారం వ్యక్తం చేశారు.

స్థానిక సమస్యల మీద ఉద్యమం కోసమే బీజేపీ ప్రాథమిక సభ్యత్వానికి, రాష్ట్ర కార్య నిర్వాహక సభ్యుడు పదవికి రాజీనామా చేస్తున్నాను

అని ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి రాజీనామా లేఖ పంపుతున్నాను అని ప్రకటించారు. పాయకరావు పేటలో పైప్ లైన్ ప్రాజెక్ట్ కి వ్యతిరేకంగా మత్స్యకారుల కోసం పోరాటం చేస్తే బీజేపీ నేతలు ఎవరూ రాలేదు అన్నారు.అనుచరులు, న్రైయోభలాషులు తో చర్చించిన మీదట తాను ఏ పార్టీలో చేరుతానో త్వరలోనే ప్రకటిస్తాను అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

పంచాంగం

శనివారం 30-12-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత ఋతువు
మార్గశిర మాసం

తిథి : బ. తదియ ఉ. 07.50
నక్షత్రం : ఆశ్లేష తె. 04.42
వర్జ్యం : సా. 04.25 ల 06.09

ఏపీ వైద్య ఆరోగ్యశాఖకు కేంద్రమంత్రి ప్రశంసలు

ఏపీ వైద్య ఆరోగ్య శాఖ పనితీరు భేష్ అంటూ కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ ప్రశంసల వర్షం కురిపించారు. ఏపీ సీఎం జగన్, రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి విడదల రజనిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు.

ఆరోగ్య రంగంపై ఏపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో ఏపీకి సంపూర్ణ సహకారం అందిస్తామని మన్సుఖ్ మాండవీయ చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఆరోగ్యవంతమైన ప్రజలతో ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

మన్సుఖ్ మాండవీయ ఇవాళ విజయవాడ జీజీహెచ్ లో క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పై వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆరోగ్య మంత్రి విడదల రజని, టీడీపీ ఎంపీ కేశినేని నాని, స్థానిక ఎమ్మెల్యే మల్లాది విష్ణు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

ప్రభుత్వ పథకాల అమలులో లీలమానకం విజయనగరం

విషయమై చర్చ జరిగింది. యీ సందర్భంగా రెండు జిల్లాల్లో ఎంతమేరకు రైతుల వద్ద ధాన్యంకు నష్టం జరిగిందనే విషయమై మంత్రి ఆరా తీశారు. విజయనగరం జిల్లాలో 4065 మెట్రిక్ టన్నులు, మన్యం జిల్లాలో 100 నుంచి 150 టన్నుల మేరకు రంగుమారిన ధాన్యం వున్నట్టు అంచనా వేశామని ఆయా జిల్లాల వ్యవసాయ అధికారులు రామారావు, రాబర్ట్ పాల్ తెలిపారు. జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ రంగుమారిన ధాన్యం కొనుగోలు విషయంలో రైతుల నుంచి ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేనిరీతిలో పౌరసరఫరాల సంస్థ అధికారులు సైనిమిల్లర్లతో మాట్లాడాలని సూచించారు. ఏయే గ్రామాల్లో రంగుమారిన ధాన్యం పుండో గుర్తించి ఆయా గ్రామాల్లో ధాన్యం కొనుగోలు సందర్భంగా రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని చెప్పారు.

జిల్లాలో ఈ ఏడాది ప్రభుత్వం 4.25 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా వున్నప్పటికీ ఆ స్థాయిలో ధాన్యం రైతుభరోసా కేంద్రాలకు వచ్చే అవకాశం లేదన్నారు. రెండు జిల్లాల్లో ధాన్యం కొనుగోలు పరిస్థితిని కూడా మంత్రి సమీక్షించారు. విజయనగరం జిల్లాలో ఇప్పటివరకు 1.40 లక్షల టన్నుల ధాన్యం సేకరించడం జరిగిందని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ మీనాకుమారి వివరించారు. రూ.135 కోట్ల బ్యాంకు గ్యారంటీలు సిద్ధంగా తమ వద్ద వున్నాయని చెప్పారు. సేకరించిన ధాన్యంకు రూ.98 కోట్లు చెల్లింపులు కూడా పూర్తిచేశామని తెలిపారు. ధాన్యం ఇతర జిల్లాలకు తరలించకుండా జిల్లాలోని రైస్ మిల్లులకే పంపించేలా చర్యలు చేపట్టాలని పౌరసరఫరాల అధికారులకు మంత్రి సూచించారు. అవసరమైతే రాష్ట్ర స్థాయి అధికారులను కూడా సంప్రదించి తగు ఆదేశాలు ఇచ్చేలా మాట్లాడతామని చెప్పారు.

తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలకు గాను నష్టపరిహారం రెండు జిల్లాలకు కలిపి దాదాపు రూ.70 లక్షల వరకు వచ్చే అవకాశం వుందని, సంక్రాంతిలోగా ప్రభుత్వం ఆయా రైతులకు పరిహారం విడుదల చేస్తుందని మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. రెండు జిల్లాల్లో పంటనష్టం అంచనాలను ఆయా వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. విజయనగరంలో 297.97 హెక్టార్లలో పంటనష్టం జరిగిందని వ్యవసాయశాఖ జె.డి. రామారావు వివరించారు. మన్యం జిల్లాలో సాలూరు, పాచిపెంట, మక్కువ మండలాల్లోనే అధికంగా పంట నష్టం జరిగిందని ఆ జిల్లా వ్యవసాయ జె.డి. తెలిపారు.

జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిహామీ నిధులతో నిర్మిస్తున్న సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వెల్ నెస్ కేంద్రాల భవనాలను వచ్చే రెండు నెలల్లో పూర్తిచేయాలని మంత్రి బొత్స సత్యనారాయణ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆ భవనాల నిర్మాణం పూర్తిచేసేందుకు ఏమేరకు నిధులు అవసరమవుతాయో తెలియజేస్తే ప్రభుత్వం నుంచి విడుదల చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ భవనాల నిర్మాణం పూర్తిచేయడంలో మండలస్థాయి ప్రజాప్రతినిధులు చొరవ చూపి ఎన్నికల్లోపే భవనాల నిర్మాణం పూర్తిచేసేలా కృషిచేయాలని కోరారు. రెండు జిల్లాలో యీ భవనాల నిర్మాణాలకు కావలసిన నిధులు, పూర్తయిన నిర్మాణాలు, మిగిలినవి ఏ స్థాయిలో పురోగతిలో వున్నాయనే అంశంపై ఆరా తీశారు. గ్రామాల్లో సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వెల్‌నెస్ కేంద్రాల ఏర్పాటు, భవనాల నిర్మాణం ద్వారా ఒక్క గ్రామంలో రూ.1.00 కోటి విలువైన ఆస్తులు సృష్టించడం జరిగిందని చెప్పారు. రాష్ట్రంలో గ్రామ స్థాయిలో ఎంతో పకడ్బంధీ వ్యవస్థలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఉపాధిహామీ కన్వర్జెన్స్ నిధులతో చేపట్టిన పనులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన అదనపు అంచనా వ్యయాన్ని చెల్లించేందుకు బొబ్బిలి పంచాయితీరాజ్ ఇ.ఇ. నిరాకరిస్తున్నారని తెల్లాం ఎంపిపి ఉమాదేవి సమావేశంలో ప్రస్తావించగా, ఈ విషయంలో ఇ.ఇ. శ్రీనివాసరావు వ్యవహారశైలి పట్ల మంత్రి బొత్స ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వ భవనాల నిర్మాణానికి అంచనా వ్యయం అదనంగా అవుతుందనే అంశాన్ని దృష్టిలో వుంచుకొని నిర్మాణం పూర్తిచేసిన భవనాలను అదనపు మొత్తం రూ.3.50 లక్షలు చెల్లించాలని ఇదివరకే ఆదేశాలు జారీచేసినా వాటిని పట్టించుకోకుండా పంచాయతీరాజ్ ఇ.ఇ. వ్యవహరించడంపై మంత్రి సీరియస్ అయ్యారు. ఆయనను ప్రభుత్వానికి సరెండర్ చేయాలని జిల్లా కలెక్టరును ఆదేశించారు. ఈ విషయాన్ని పలుమార్లు ఇంజనీరింగ్ అధికారులకు తెలియజేసినప్పటికీ అభ్యంతరాలు చెప్పడంపై జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అసంతృప్తి వ్యక్తంచేశారు.

ప్రభుత్వం చేసే ప్రతి మంచి పనిని ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకువెళ్లేందుకు శాసనసభ్యులు, ఎంపిపిలు, జెడ్పీటీసీ సభ్యులు వచ్చే రెండు నెలల్లో పూర్తిస్థాయిలో పనిచేయాలని మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్నీ నెరవేర్చామనే సంతృప్తితో ప్రజల వద్దకు వెళ్తున్నామని చెప్పారు.

జనవరి, ఫిబ్రవరి నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాల నిధులు విడుదల చేస్తోందని వాటిని ఆయా మండలాల్లో ప్రజలను సమీకరించి యీ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. ఫించను మొత్తాలను రూ.3000 పెంచి అమలు చేస్తున్నసందర్భంగా జనవరి 3 నుంచి 8వ తేదీ వరకు అన్ని మండలాల్లో రోజుకో మండలంలో కార్యక్రమం ఏర్పాటు చేసి పండుగ వాతావరణంలో ఫించను పంపిణీ చేపట్టాలన్నారు. 3న రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ప్రసంగం అన్ని గ్రామాలు, వార్డుల్లో వినేందుకు ఏర్పాట్లు చేయాలని, 4 నుంచి మండలాల్లో పంపిణీ ఏర్పాట్లు చేయాలని, ఇందులో శాసనసభ్యులు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపిపిలు, స్థానిక ప్రజాప్రతినిధులంతా పాల్గొనాలని కోరారు.

జనవరి 23 నుంచి 31 వరకు వై.ఎస్.ఆర్.ఆసరా కార్యక్రమం కింద ఆర్థిక సహాయం పంపిణీ వుంటుందని, దీనిని కూడా పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. ఫిబ్రవరిలో 5 నుంచి 14వ తేదీ వరకు చేయూత పథకంలో మహిళలకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు.

సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, విజయనగరం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, శాసనసభ్యులు బొత్స అప్పలనరసయ్య, అలజంగి జోగారావు, శంబంగి వెంకట చినప్పలనాయుడు, శాసన మండలి సభ్యులు రఘురాజు, రఘువర్మ, జెడ్పీ సి.ఇ.ఓ. రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గేమ్స్ ఫెస్ట్ ప్రారంభించిన కలెక్టర్

అనంతరం "మదాలస" పాఠశాల వార్షిక మ్యాగజైన్ ను ఆవిష్కరించారు.

విశాఖ వ్యాలీ స్కూల్ ప్రిన్సిపాల్ డా. ఈశ్వరీ ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఆటలను కూడా ఆస్వాదించాలని అందుకు తల్లిదండ్రులు కూడా ప్రోత్సాహం అందించాలని పేర్కొన్నారు. 2022-23 విద్యా సంవత్సరంలో విద్యార్థులు సాధించిన ప్రగతి విశేషాలను తల్లిదండ్రులకు వివరించారు.

విద్యార్థులు చేసిన యోగ, ట్రాక్ ఈవెంట్లు, తైక్వాండో, జుంబా, డంబెల్స్, భాంగ్రా మొదలైన క్రీడా విన్యాసాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

వివిధ క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్, ఇతర బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. చిరు సత్కారాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, నిర్వాహకులు ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యారు.

స్థాయి సంఘం సమావేశంలో అన్ని పనులకూ ఆమోదం

ఈ సమావేశంలో స్థాయి సంఘ సభ్యులతో పాటు చీఫ్ సిటీ ప్లానర్ సురేష్ కుమార్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, కార్యదర్శి పి.నల్లనయ్య, డి.సి(రెవెన్యూ) ఫణిరామ్, జోనల్ కమిషనరు జి.వి.క్రిష్ణ, కార్యనిర్వాహక ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 31న జిల్లాలో పీఈటి సంబంధిత సహాయక పరీక్ష

శాఖ, పోలీస్, విద్యుత్, వైద్య , పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, లైజన్ అధికారులు , తదితర అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 31వ తేదీ (ఆదివారం) ఉదయం గం. 9.30 నుంచి మధ్యాహ్నం గం. 12.00 వరకు 10 పరీక్షా కేంద్రాలలో పశు సంవర్ధక సహాయకులు పోస్టుల పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పరీక్షకు జిల్లా నుంచి 1708 మంది ఇతర జిల్లాల నుంచి 1641 మొత్తం 3349 మంది హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి హాల్ టికెట్ మరియు ఒరిజినల్ ఐడి ప్రూఫ్ తప్ప మొబైల్ ఫోన్లు, కాలిక్యులేటర్లు, ఐప్యాడ్ , బ్లూటూత్, పేజర్ లేదా ఇంట్రాక్ట్ ప్రోగ్రామింగ్ చేయగల ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోనికి అనుమతి లేదని అన్నారు . టాయిలెట్లు, విద్యుత్, త్రాగు నీరు సదుపాయం తదితర మౌళిక సదుపాయాలు పరిశీలన చేసుకోవాలన్నారు. కంప్యూటర్ పనిరీదును ఒక సారి చెక్ చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలని మరియు మాస్క్, సానిటైజర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆయన సూచించారు. పరీక్షకు హాజరు అయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ మరియు వాల్యూడ్ ఒరిజినల్ ఐ డి ప్రూఫ్ కార్డు తప్పనిసరని అన్నారు. పరీక్ష సమయానికి అర్ధ గంట ముందగా గేట్స్ ముసివేయడం జరుగుతుందని అన్నారు. పరీక్షా సమయం పూర్తి అయ్యే వరకు అభ్యర్థులు కేంద్రంలోనే ఉండాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డా. రామకృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఈశ్వర రావు, చీఫ్ సూపరింటెండెంట్లు, జివిఎంసి, పోలీస్, మెడికల్, ఆపిడిసిఎల్, రెవెన్యూ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదాయే లక్ష్యంగా జై భారత్

చేద్దామని పిలుపిచ్చారు. పొలిటికల్ పార్టీ నేతలకు కూడా బ్యాడ్జీలు పెట్టాలన్నారు. ఈరోజు నుంచి తాను ఈ బ్యాడ్జీని తగిలిస్తానన్నారు. జనవరి 26న (రిపబ్లిక్ డే రోజు) ప్రత్యేక హోదా కోసం ప్రతిజ్ఞ చేద్దామని సూచించారు.

ఎన్నికల వేళ కీలకంగా

తమిళనాడులో జల్లికట్టు కోసం ఉద్యమం చేసి సాధించారని.. అలాగే ప్రత్యేక హోదా కోసం రాజకీయ పార్టీలు కాకుండా ప్రజలు ఉద్యమిస్తేనే హోదా వస్తుందని జేడీ లక్ష్మీనారాయణ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏపీలో ప్రధాన పార్టీలు దాదాపు ఏపీకి ప్రత్యేక హోదా ఉద్యమాన్ని ప్రస్తావించటం లేదు. ఈ సమయంలో మాజీ జేడీ ఈ ప్రస్తావనతో పాటుగా చేస్తున్న వ్యాఖ్యలతో మరోసారి ఎన్నికల వేళ ఈ అంశం ప్రధాన ప్రచారాస్త్రంగా మారే అవకాశం కనిపిస్తోంది. హోదా విషయంలో జరిగే చర్చ ద్వారా ఏ పార్టీకి నష్టం చేస్తుంది..మాజీ జేడీ ఏ మేర బలంగా ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తారనేది చూడాలి.

కొత్త సంవత్సర వేడుకలకు కఠిన నిబంధనలు : ఎస్పీ మురళీకృష్ణ

ప్రోగ్రెసింలో క్రమబద్ధమైన పార్కింగ్‌ను చూసుకోవడానికి, అలాగే ప్రవేశ మరియు నిష్క్రమణ ద్వారాల ముందు ట్రాఫిక్‌ను నియంత్రించడానికి తగిన సంఖ్యలో సెక్యూరిటీ గార్డులను తప్పనిసరిగా నియమించాలి.ఎక్సైజ్ డిస్టిల్లెమెంట్ వారు అనుమతించిన సమయం వరకూ మాత్రమే మద్యాన్ని అందించాలి.

తాగిన స్థితిలో ఉన్న కస్టమర్‌లు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి డ్రైవర్లుక్యాబ్‌లను అందించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయడం బార్‌ల నిర్వహకుల బాధ్యత..బాబూసంచా కాల్చుకూడదు..జిల్లా అగ్నిమాపక అధికారిప్రాంతీయ అగ్నిమాపక అధికారి సూచనలను తప్పనిసరిగా పాటించాలి.

నిర్వాహకుల కార్యక్రమం పనితీరుకు కొనసాగింపుగా ఏదైనా నష్టం వాటిల్లిన, ఇబ్బందులు ఏర్పడిన, ఇతర వాటి కోసం పూర్తి బాధ్యత దరఖాస్తుదారుపై ఉంటుంది..విదేశీయులు ఎవరైనా ఈవెంట్ కి హాజరు అయిన యెడల పోలీసు వారికి సమాచారము ఇవ్వవలెను. నిర్వాహకులు విధిగా క్రింద పేర్కొనబడిన సలహాలను అన్ని హౌటల్స్, క్లబ్స్, బార్స్, కార్యక్రమాలు నిర్వహించే ప్రాంగణాల ప్రవేశ ద్వారాల వద్ద , లోపలా అందరికీ కనిపించే విధముగా గమనికలను ఏర్పాటు చేయాలి.

తాగి డ్రైవింగ్ చేయడం నేరం యు/ ఎస్ 185 ఎం వి. చట్టం.అనుమతించదగిన ఆల్కహాల్ పరిమితి 30 ఎంజి/100 ఎంఎల్ వరకు మరియు అంతకంటే తక్కువ, అంటే 30 మైక్రోగ్రాములు100 ఎం.ఎల్ రక్తంలో. బ్రీత్ ఎనలైజర్ ద్వారా రికార్డ్ చేయబడిన దాని కంటే ఎక్కువ రీడింగ్ ఏదైనా ఉల్లంఘన క్రింద రాబడుతుంది.

మీరు తాగి వాహనం నడుపుతున్నట్లు గుర్తించినట్లయితే, పోలీసులు మీపై కేసు నమోదు చేస్తారు. అటువంటి సందర్భంలో, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ఎవరైనా మీతో పాటు ఉంటే, అతను శ్వాస పరీక్ష చేయించుకోవాలి. మద్యం సేవించలేదని తేలితే, వాహనం అతనికి ఇవ్వబడుతుంది, లేకపోతే తాత్కాలిక కస్టడీ కోసం వాహనాన్ని పోలీసు స్టేషన్‌కు తరలిస్తారు.

కస్టమర్లు (ప్రతివాది) వాహనం యొక్క ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌తో పాటు తదుపరి పనిదినం రోజు పోలీస్ స్టేషన్‌కు వచ్చి వాహనాన్ని వెనక్కి తీసుకోవాలి. పోలీసులు నమున్న పంపినవుదుల్లా, మీరు కోర్టుకు హాజరు కావాలి మరియు పోలీసులు మీపై చార్జ్ షీట్ దాఖలు చేస్తారు.

క్రింది శిక్షలు విధింపబడవచ్చు:

డ్రంకెన్ డ్రైవింగ్ జరిమానా రూ.10,000, లేదా నెలల జైలు శిక్ష డ్రైవింగ్ లైసెన్స్ 3 నెలలు మరియు అంతకంటే ఎక్కువ కాలం లేదా శాశ్వతంగా నిలిపివేయబడుతుంది. మైనర్లు వాహనం నడపకూడదు. యజమానులు బాధ్యత వహించాలి. ద్విచక్ర వాహనాల సైలెన్సర్‌లను తొలగించకూడదు మరియు శబ్ద కాలుష్యాన్ని నివారించాలి.

కస్టమర్‌లు తమ వాహనాలను ఓవర్ స్పీడ్‌లో నడపడం, ప్రమాదకరమైన డ్రైవింగ్ మరియు బహిరంగ ప్రదేశాల్లో రేసింగ్ చేయడం వంటివి కూడా ఎం.వి చట్టంలోని సెక్షన్లు 183, 184 ప్రకారం శిక్షార్హులవుతాయని తెలియజేయడం జరుగుతుంది.

మద్యం సేవించకుండా సహ-ప్రయాణికులను సురక్షితంగా ఇంటికి తీసుకెళ్లగల "ఒక రోజు కోసం ప్రత్యేకముగా నియమించబడిన డ్రైవర్" కోసం కస్టమర్‌లకు వారి భద్రత దృష్ట్యా మరియు (డ్రంకెన్ డ్రైవింగ్ జరిమానా/ జైలు శిక్ష కు గురికాదాని వివరించవలెను , అలాగే ప్రముఖ ప్రదేశాలలో ఈ డ్రైవర్లు ఉన్న విషయాన్ని ప్రముఖముగా ప్రదర్శించబడాలి.

ఒక్కరోజే దేశంలో 798 పాజిటివ్ కేసులు

కరోనా పట్ల నిర్లక్ష్య వైఖరి కనిపిస్తుంది. ఫలితంగా గత్తరోజుకీ కరోనా కేసులు పెరుగుతున్నాయి. నిన్న ఒక్కరోజే 798 పాజిటివ్ కేసులు నమోదు కావటం అందుకు నిదర్శనం.

విద్యార్థుల తల్లుల ఖాతాల్లో అమ్మ ఒడి జమ

ముఖ్యమంత్రిగా పనిచేసినా, ప్రజలకు మంచి చెయ్యడానికి ఉపయోగించలేదని, తన అవినీతి కోసమే అధికారాన్ని వాడని విమర్శించారు. వాళ్లంతా దోచుకోవడం, పంచుకోవడమే చేశారని, ఇదంతా ప్రజలు ఆలోచించాలని సీఎం జగన్ ఈ సందర్భంగా తెలిపారు. ఇక జనసేన అధినేత పవన్‌పై కూడా జగన్ విమర్శలు కురిపించారు. చంద్రబాబు సీఎం అయ్యేందుకే పవన్ పనిచేస్తున్నారని విమర్శించారు. పొత్తులో చంద్రబాబు ఏ సీటూ ఇవ్వకపోయినా పవన్ కళ్యాణ్ ఓకే అంటారని సీఎం జగన్ విమర్శించారు. ప్యాకేజీల కోసం త్యాగం చేసే, త్యాగాల త్యాగరాజును ఎప్పుడూ చూసివుండరు అంటూ విమర్శించారు.

ఇక జగనన్న విద్యా దీవెన పథకం వివరాల విషయానికొస్తే.. ఈ పథకం ద్వారా హాస్టళ్లలో ఉంటూ ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు భోజనం, వసతి ఖర్చుల కోసం ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని అందిస్తున్నారు. ప్రతీ ఏటా రెండు విడతల్లో ఈ నిధులను విడుదల చేస్తున్నారు. జులై, డిసెంబర్ నెలలో విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి ఏపీ ప్రభుత్వం డబ్బులు జమ చేస్తుంది. ఈసారి విద్యార్థుల, తల్లి పేరుతో జాయింట్ ఖాతాలు తెరిచిన వారికే సాయం అందుతుందని ప్రభుత్వం మొదట చెప్పింది. అయితే దాన్ని చట్టే విడత వరకు వాయిదా వేసింది. ప్రస్తుతానికి విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో నిధుల జమ చేస్తోంది. వచ్చే సంవత్సరం నుంచి మాత్రం ఉమ్మడి ఖాతా ఉంటేనే డబ్బులు పడతాయి. ఇక ఈ పథకం ద్వారా ఏపీ ప్రభుత్వం.. ఐటిఐ చదువుకునే విద్యార్థులకు రూ. 10 వేలు, పాలిటెక్నిక్ చదువుకునే వారికి రూ. 15 వేలు, డిగ్రీ, బీటెక్, మెడిసిన్, ఇతర ఉన్నత విద్య కోర్సులు చదివే వారికి సవంత్సరానికి రూ. 20 వేలు ఆర్థిక సాయాన్ని అందిస్తోంది.

విశాఖ సమాచారమ్

శనివారం 30-12-2023

ఆదర్శం

నవీన్ పట్నాయక్ పెళ్లాంపిల్లలు, కుటుంబం ఎవరూ లేరు. పైరవీలు, పెత్తనాల భయంతో తన బంధుగణాన్ని కూడా దగ్గరకు రానివ్వడు. ఎప్పుడూ తన మొహంలో ఎమోషన్స్ కనిపించవు. ఉన్నతాధికారులు, తన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో కూడా ఎంత మాట్లాడాలో అంతే మాట్లాడతాడు. ఎవరూ తన దగ్గర సర్కిల్‌లోకి వెళ్లరు. తను కూడా పని ముగిసిందంటే చాలు, ల్యాప్ టాప్ తీసుకుని, ఓ సిగరెట్ పాకెట్‌తో బెడ్ రూంలోకి వెళ్లిపోతాడు. అత్యవసరమైతే తప్ప ఇక ఎవరూ తనను డిస్టర్బ్ చేయడానికి వీల్లేదు.

ఎంత కఠిన హృదయుడో కదా అనిపిస్తోందా..? ఏ బంధాలూ లేకుండా, సంపాదన కక్కుర్తి లేకుండా వ్యవహరిస్తున్నాడు కాబట్టే పాలికేళ్లుగా తనను ఎవరూ ఆ సీఎం కుర్చీ మీద నుంచి ఇంచ్ కూడా కదిలించలేకపోతున్నారేమో. ఐనా రాతి లోపల కూడా కొన్నిసార్లు జల ఉంటుంది. నవీన్ కూడా అంతే. నిర్దయకరంగా కనిపించే ఆయన పన్నెండు దేశాలకు చెందిన ప్రవాస ఒడిస్సీల ఎదుట వేదిక మీద కన్నీళ్లు పెట్టుకున్నాడు. అసలు అనేక ఎత్తుపల్లాల నడుమ కూడా ఏ ఎమోషన్ చూపించని ఆయన కన్నీళ్లు పెట్టుకోవడాన్ని చూసి ఒడిశా నుంచి వెళ్లిన ఉన్నతాధికారుల బృందం ప్లస్ వేలాది మంది ప్రవాస ఒడిస్సీలు విస్తుపోయారు. విషయం ఏమిటంటే..?

కిసన్ శేషదేవ్ సంబల్‌పూర్ జిల్లాకు చెందిన ఓ గిరిజన కుటుంబం. చిన్నప్పుడు ఏడాది వయస్సున్నప్పుడే తల్లిని కోల్పోయాడు. 2006లో తండ్రి తీవ్ర అనారోగ్యం పాలైతే కిసన్ కూలీ పని చేయాల్సి వచ్చింది. 2012లో తండ్రిని కూడా కోల్పోయాడు. అప్పటికి తనకు పద్దెనిమిదేళ్లు. రెండేళ్ల క్రితం అక్కను కూడా పాగొట్టుకున్నాడు. ప్రస్తుతం అనాథ.

చిన్నప్పటి నుంచీ మెరిట్ స్టూడెంట్. ప్రతి పరీక్షలోనూ తనే టాప్. 2005లో ఉత్తమ విద్యార్థి అవార్డు తీసుకుని నవోదయ ఎంట్రన్స్‌లో టాపర్‌గా నిలిచి, ప్లస్‌టూ వరకు అక్కడే చదివాడు. తరువాత 2012లో National Entrance Screening Test (NEST) రాశాడు. 17వ ర్యాంకు. కానీ ఆ సంవత్సరమే తండ్రి చనిపోయాడు. 2013లో మళ్లీ రాశాడు, ఈసారి 15వ ర్యాంకు, NISERలో అయిదేళ్ల ఎంఎస్సీ ఇంటిగ్రేటెడ్ కోర్సులో చేరాడు.

2018 ఒడిశా నాలెడ్జ్ హబ్‌లో ఓ పెద్ద మీటింగ్ విద్యావేత్తలు, మంత్రులు, ఉన్నతాధికారులు, టెక్నిషియన్స్ ఉన్న ఆ మీటింగును ఉద్దేశించి ప్రసంగించాలని నవీన్ పట్నాయక్ ఈ కిసన్‌ను ఆహ్వానించాడు. అప్పట్లో స్లిప్పర్లు, మాసిపోయిన బట్టలు, చేతిలో ఓ డొక్కు నోకియా ఫోన్‌తో ఉన్న కిసన్ భుజం తట్టి ఒక ఐఫోన్ కానుకగా ఇచ్చాడు. తరువాత కిసన్ జర్మనీలోని Gottingenలోని జార్జ్-అగస్ట్ యూనివర్శిటీలో చేరాడు. పీహెచ్‌డీ చేశాడు. ఇప్పుడు తను అక్కడే కెమికల్ సైంటిస్టు.

గత నెల చివరివారంలో పట్నాయక్ రోమ్ వెళ్లాడు. దాదాపు 12 యూరప్ దేశాలకు చెందిన ప్రవాస ఒడిస్సీలను పిలిచారు ఓ మీటింగుకు శేషదేవ్ కూడా జర్మనీ నుంచి రోమ్ వెళ్లాడు. అందరి ఎదుట శేషదేవ్‌కు కాసేపు మాట్లాడే చాన్స్ దొరికింది. తన చేతిలోని ఐఫోన్ పైకి లేపి, ఊపుతూ ఇదేమిటో తెలుసా అంటూ ముఖ్యమంత్రి తనకు ఏయే సందర్భాల్లో ఎలా అండగా నిలిచాడో ఎమోషన్‌తో చెబుతూ పోయాడు.

...."నాకు సార్ చెప్పింది ఒకటే పది మందికీ ఉపయోగపడు అన్నాడు. పదే పదే అదే గుర్తొస్తుంది. మా ఊళ్లో 170 మంది పిల్లలకు కోచింగ్ సెంటర్ పెట్టించాను. 30 లక్షలతో ఇల్లు కట్టాను నథింగ్ నుంచి నన్ను ఎవరీ థింగ్ స్థాయికి తీసుకొచ్చారు సీఎం.. తిరిగి వచ్చేస్తాను, ఓ పెద్ద ఫార్మ్యూటికల్ కంపెనీ పెడతాను ఒడిశాలో నాకు ఎవరూ లేరు సార్, అందరినీ కోల్పోయాను, అయితే ఏమిటి సార్, మీరున్నారు, మీరే నా తండ్రి" శేషదేవ్ ముగించాడు. అదుగో అప్పుడు ఏ ఫ్యామిలీ బంధాలు లేని ఆ పట్నాయక్ కంటి నుంచి బొటబొటా కన్నీళ్లు రాలాయి. ఆ ఎమోషన్ పేరు ఆనందమే.

ఇందులో ఏముంది అనకండి మనసంతా పాజిటివిటీని నింపే ఇలాంటి వార్తలు చదవాలి. ఖచ్చితంగా చదవాలి ఓ గిరిజన విద్యార్థి కష్టనష్టాల జీవనప్రయాణం ఇది రాజకీయ నాయకులందేనే హార్డ్ కోర్ అండ్ నొటోరియస్ అనే భావన బలంగా ఉన్న ఈ రోజుల్లో పట్నాయక్ వంటి నేతలూ ఉంటారని తెలియాలి. ప్రతి కఠినమైన గుండెలో కూడా తడి ఉంటుందనీ, అది కొన్నిసార్లు కంటికట్టలు తెంచుకుని బయటికి దూకుతాయని కూడా తెలియాలి!!

విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించే విధంగా విద్య ఉండాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించేదిగా విద్యా విధానం ఉండాలని ప్రముఖ గుండె వైద్యనిపుణులు డాక్టర్ సి.వి రావు అన్నారు. శుక్రవారం సాయంత్రం సీతంపేటలో వి.టి స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన పాఠశాల 77వ వసంతాల సంబరాలు మెగా జూబ్లీ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాఠశాల ప్రతీ వ్యక్తి అభ్యున్నతికి పునాదిరాయిగా నిలుస్తుందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పారిశ్రామిక ప్రగతికి భాగమయ్యే విధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు. వ్యక్తి ప్రగతికి మార్గం చూపేదిగా విద్య నిలుస్తుందని చెప్పారు. పాఠశాలలో నిపుణులైన అధ్యాపకుల బోధనను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతంగా ఎదగాలని సూచించారు.

ప్రముఖ న్యాయవాది పి.వి నారాయణ రావు మాట్లాడుతూ విద్యతోపాటు విలువలను నేటి తరానికి అందించడంలో వి.టి స్కూల్ ముందుందన్నారు. ఈ పాఠశాల నుంచి విద్యాభ్యాసం పూర్తిచేసి నేడు దేశ,విదేశాలలో ఎందరో ఉన్నతంగా స్థిరపడ్డారన్నారు. ఇందటి సుదీర్ఘ ప్రస్థానాన్ని కలిగిన వి.టి స్కూల్ విశాఖ చరిత్రలో తనకంటూ ఒక పేజీని పదిలంచేసుకుందన్నారు.

పాఠశాల ప్రిన్సిపాల్ పి.ఎస్ రావు మాట్లాడుతూ విశాఖలోని పాతనగరం వేదికగా 1946లో ప్రారంభించిన వి.టి స్కూల్ గడచిన 77 సంవత్సరాలుగా వేలాది మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది సమాజానికి అందించిందన్నారు. తమ పాఠశాలలో చదువకున్న విద్యార్థులు నేడు ప్రపంచ వ్యాప్తంగా, విభిన్న వృత్తులలో ఉన్నత స్థానాలలో స్థిరపడటం తమకు అమితమైన సంతృప్తిని ఇస్తాందన్నారు. నాటి నుంచి నేటి వరకు అత్యుత్తమ ప్రమాణాలతో ప్రజల ఆదరాభిమానాలను పొందుతూ తమ పాఠశాల నాణమైన విద్య అందరికీ చేరువ చేసే దిశగా కృషిచేస్తోందన్నారు.

భావితరాల భవిష్యత్తు కి మూల పునాది విద్య అంటున్న అవంతి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న విద్యార్థులు ఉచిత ల్యాబ్ లు పంపిణీ కార్యక్రమం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన గౌ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆనందపురం మండలం కొంటాల్యం లో ఘనంగా నిర్వహించడం జరిగింది.

కార్యక్రమం కి విచ్చేసిన అవంతి కి మండలం నాయకులు ఘనమైన సాదర స్వాగతం పలకడం జరిగింది.

కార్యక్రమం ను ఉద్దేశించి ఇంగ్లీష్ లో అనర్గళంగా సందేశం వినిపించిన విద్యార్థినులను అవంతి ఘనంగా నిర్వహించడం జరిగింది.

అనంతరం కార్యక్రమం ను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ మానవ సమాజంలో ఆర్థికంగా - సామాజికంగా - అధికారికంగా ఉన్నత స్థాయికి ఎదగాలి అంటే దానికి కావల్సింది విద్య అని, విద్యతోనే అభివృద్ధి విద్యతోనే సృజనం, విద్యతోనే నవసమాజ నిర్మాణం విద్య అనేది ప్రాముఖ్యం అని ఎరిగిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్య విషయంలో వినూత్న సంస్కరణలు కు శ్రీకారం చుట్టి ఉన్నతమైన మౌళికవసతులతో నాడు నేడు ద్వారా కార్పోరేట్ స్కూల్ స్థాయి కి దీటుగా చేసి ప్రభుత్వ పాఠశాలల లో కూడా ఉన్నత విద్య ను అందించి ఉత్తీర్ణత శాతం సాందించేలా అంతేకాక ప్రభుత్వ పాటశాలలో సీట్లు కూడా అందని విధంగా ఉండని అంతేకాక అమ్మ ఒడి - విదేశీ విద్యా దీవెన - సంపూర్ణ పౌష్టికాహారం ఇలా అన్ని పథకాలు అమలు చేసి విద్య అనేది ప్రతీ పేదవారికి దగ్గర చేసిన గొప్ప నాయకుడు జగనన్న అని,ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల లో ఇంటర్నెట్ పరిజ్ఞానం తో కూడిన విద్య అందించాలని 30 వేలు రూ విలువ చేసే ట్యాబ్ లను 8వ తరగతి విద్యార్థులకు అందివ్వడం చాలా సంతోషం గా ఉందని మీరంతా మంచి క్రమశిక్షణ తో బాగా చదువుకొని ఉన్నత స్థాయి కి ఎదిగి తల్లిదండ్రులు కి మంచి పేరు తేవాలని మాట్లాడారు.

అనంతరం అవంతి చేతులు మీదుగా విద్యార్థులు కు ట్యాబ్ లు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు - ఉపాధ్యాయ సిబ్బంది - ఆనందపురం మండలం వైసిపి శ్రేణులు - ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు - సచివాలయం కన్వినర్ లు గృహ సారథులు - కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండింగ్ లేకుండా చర్యలు చేపడతాం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ఎటువంటి పెండింగ్ పనులూ లేకుండా తగిన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు.

పెండింగ్ దరఖాస్తులు మరియు పోలింగ్ కేంద్రాలలో వసతులు వగైరా సమాచారంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా శుక్రవారంజిల్లా కలెక్టర్లతో విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ కార్యక్రమానికి కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 865 మాత్రమే పారం 6,7,8 పెండింగ్ ఉన్నాయని, వాటిని వారంలోగా పరిశీలించి పూర్తిచేస్తామన్నారు. అలాగే పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ఏఈఆర్ఓలు నుండి సమాచారం పొంది తగిన ఏర్పాట్లు చేయిస్తామన్నారు. ఎన్నికలకు సరిపడా స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఇప్పటికే గుర్తించామని చెప్పారు. పిడబ్ల్యూడి ఓటర్లకు సంబంధించిన వివరాలను ఈ.ఆర్.ఓలతో మరోసారి పరిశీలించి చర్యలు తీసుకుంటామని అన్నారు. అవసరమైన ఎన్నికల పరిశీలకులు, పోలింగ్ అధికారులు, ఇతర సిబ్బంది విషయమై చర్యలు చేపట్టడం జరిగిందని వివరించారు.

ఈ సమావేశంలో ఈ.ఆర్.ఓలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మినరల్ ఫండ్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



కాకినాడ, (విశాఖ సమాచారమ్): జిల్లా మినరల్ ఫండ్ (డీఎఫ్ఎం)తో జిల్లాలో చేపట్టిన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో డీఎఫ్ఎం నిధులతో కాకినాడ జిల్లాలో చేపట్టిన పనుల ప్రగతిపై జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా. ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత శ్రీపూర్ణచంద్ర ప్రసాద్, మైన్స్, రోడ్డు భవనాలు, ఇరిగేషన, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్, ఐసీడీఎస్, వ్యవసాయం, పశు సంవర్థక, జిల్లా పరిషత్, పరిశ్రమలు తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో డీఎఫ్ఎం నిధులతో 281 పనులను రూ. 43.955 కోట్లతో మంజూరు చేయడం జరిగిందన్నారు. వీటిలో రూ. 16.175 కోట్ల ఖర్చుతో 51 పనులు ఇప్పటివరకు పూర్తి చేయడం జరిగింది, 103 పనులు వివిధ దశలో ఉన్నాయని ఆమె తెలిపారు. అంతర్గత రహదారులు, పశువుల ఆసుపత్రి, మంచి నీటి ట్యాంకులు, పాఠశాలలకు అదనపు తరగతులు, రోడ్లు, కల్వర్టులు, అంగన్వాడీ భవనాలు తదితర నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ పనులన్నీటిపైన అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి వినియోగంలోనికి తీసుకురావాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. పనులు పూర్తయిన మేరకు బిల్లులు సమర్పించాలన్నారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో నేడు నిర్వహిస్తున్న ఈ నాలుగో డీఎంఎఫ్ సమావేశంలో పంపారిజర్వాయర్ గేట్లు మరమత్తులకు 4.45 లక్షలు, ప్రతిపాడు మండలంలోని శంఖవరం-చేలంగి గ్రామాల మధ్య రోడ్డు మరమ్మతులు మెత్తం రూ. 100 లక్షలు, ఉత్తరకంచి-పెద్దిపాలెం గ్రామాల మధ్య రోడ్డు మరమ్మతులకు రూ.20 లక్షలు, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పిఠాపురం బ్రాంచ్ కెనాల్ పనుల నిమిత్తం రూ. 4.99 లక్షలు, కరప మండలంలోని ఎండమూరు, సంపర, కురుడ గ్రామాల పరిధిలోని బోడి కాలువ డీసిల్టేషన్ పనులు నిమిత్తం రూ.27.81 లక్షలు కొత్తగా మంజూరు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.

సమావేశంలో ఇన్చార్జి డీఆర్వో, డీఆర్డీఎ పీడీ కె శ్రీరమణి, వ్యవసాయ శాఖ జేడీ ఎన్ విజయ్ కుమార్, పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్.సూర్యప్రకాశరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఇట్ల కిషోర్, జే సీతారామరావు, మైన్స్ డీడీ ఇ.నరసింహా రెడ్డి, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, ఆర్ అండ్ బీ ఎస్ఈ హరిప్రసాద్ బాబు, పంచాయతీరాజ్ ఎస్ఈ బీ.సత్యనారాయణ మూర్తి, పెద్దాపురం ఇరిగేషన్ డీఈ రాంగోపాల్, జెడ్పీ ఏవో ఎం బుజ్జి బాబు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న విద్యా దీవెన పథకం కింద రూ. 23.24 కోట్లు లబ్ధి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జగనన్న విద్యా దీవెన పథకం 2023, నాల్గవ దఫా కింద కాకినాడ జిల్లాలోని 34, 234 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, క్రిస్టియన్, కాపు విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ. 23.24 కోట్లు జమవుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా తెలిపారు.

2023, సెప్టెంబర్ - నవంబర్ త్రైమాసికానికి సంబంధించి జగనన్న విద్యా దీవెన ఫీజు రీయింబర్స్మెంట్ మొత్తాన్ని నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ప్రారంభించారు. ఈ నేపథ్యంలో జగనన్న విద్యా దీవెన జిల్లాస్థాయి కార్యక్రమం కాకినాడ కలెక్టరేట్ వివేకానందహాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి కాకినాడ ఎంపీ వంగా గీత, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, కాకినాడ సిటీ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, అయ్యరక కార్పొరేషన్ చైర్పర్సన్ అవాల రాజేశ్వరి తదితరులతో పాటు వివిధ కళాశాలల విద్యార్థులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి బటన్ నొక్కి నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ఫీజు మొత్తాన్ని జమచేసిన అనంతరం ఎంపీ వంగా గీత, కలెక్టర్ డా. కృతికా శుక్లా, ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు అధికారులతో కలిసి ఫీజు రీయింబర్స్మెంట్ మొత్తం మెగా చెక్కు విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అందించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే పేద విద్యార్థులు కాలేజీలకు చెల్లించాల్సిన పూర్తి ఫీజుల మొత్తాన్ని క్రమంతప్పకుండా ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అంతమంది పిల్లలకు ఇచ్చేలా వారి తల్లుల ఖాతాల్లో నేరుగా ప్రభుత్వం జమచేస్తాందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని, కెరీర్ పరంగా ఉన్నత స్థానాలకు ఎదగాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు.

కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ అధికారి బీ.నారాయణ, బీసీ సంక్షేమ అధికారి ఎన్. రాజేశ్వరి, సాంఘిక సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ పీటీ దొర, వివిధ కళాశాలల విద్యార్థులు హాజరయ్యారు.

వైఎస్సార్సీపీకి సీతంరాజు సుధాకర్ రాజీనామా

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ వైఎస్సార్సీపీలో ఒక్కో నాయకుడూ పార్టీకి రాజీనామాలు చేస్తూ వస్తున్నారు. మొన్న ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ పార్టీకి రాజీనామా చేయగా..ఈరోజు బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ సీతం రాజు సుధాకర్ కూడా పార్టీ రాజీనామా చేశారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, కార్పోరేషన్ చైర్మన్ పెండిటికీ రాజీనామా చేస్తూ, తన రాజీనామా లేఖను ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహనరెడ్డికి పంపినట్టు తెలిసింది. ఈయన రాజీనామాను విరమించే విషయంలో బుజ్జగింపులు చేపట్టినా ఫలితం లేకపోయింది. సీఎం వైఎస్ జగన్ కు అత్యంత సన్నిహితుడుగా వున్న సీతంరాజు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నెలబడి పోయారు. అయితే ఆ సమయంలో ఉత్తరాంధ్రా జిల్లాల నుంచి ఎమ్మెల్యేలు తన గెలుపుకోసం కనీసం పనిచేయలేకపోవడం వలనే తాను ఓడిపోయానని ఆయన పలు మార్లు తమ కార్యకర్తల ముందు ఆవేదన వెల్లగక్కారు. రాజకీయాల్లోకి వచ్చిన తరువాత పార్టీకోసం చాలా పెద్దమొత్తంలో ఖర్చుచేసినా ఫలితం లేకుండాపోయింది..దానిని ఎక్కడ పెట్టుబడిగా పెట్టినా ఫలితాలు వేరేలా ఉండేవని ఆయన సన్నిహితులు కూడా అప్పట్లో ఆయన ముందే కుండబద్దలుగొట్టినట్లుగా ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంతోనే విశాఖ దక్షిణం ఎమ్మెల్యే సీటు ఆశించినా ఈయనకు అధిష్టానం నుంచి క్లియరెన్స్ రాకపోవడంతో మనస్థాపానికి గురైన ఆయన పార్టీకి, ఆయన పదవికి రాజీనామా చేశారు. దీనితో రెండు రోజుల తేడాలో ఇద్దరు నియోజవర్గస్థాయి నాయకులు అధికార వైఎస్సార్సీపి పార్టీకి రాజీనామా చేయడం విశాఖలో చర్చనీయాంశం అవుతుంది. వైఎస్సార్సీపికి రాజీనామా చేసిన వంశీకృష్ణ శ్రీనివాస్, జనసేనలోకి చేరన రోజే ప్రకటించారు. ఇంకా నాతోపాటు చాలామందే పార్టీని వీడుతున్నారని, వారిని జనసేనలో చేర్చుతానని చెప్పారు. అన్నట్టుగా రెండో రాజీనామా ప్రకటన సీతంరాజు సుధాకర్ చేశారు. ఈయన జనసేనపార్టీలో చేరుతారా..? మరేదైనా పార్టీలో చేరుతారా అనేవిషయంలో మాత్రం క్లారిటీ రావాల్సివుంది. ఈయనకు బీజేపి నుంచి ఎమ్మెల్యే సీటు ఆఫర్ వచ్చినట్టు తెలుస్తుంది. సెంటిమెంటుగా, బ్రాహ్మణులు, యాదవుల మనస్తాపాలు, ఆందోళనలు చాలా విషయాల్లో ప్రభావాన్ని చూపిస్తాయి. విశాఖ వైఎస్సార్సీపీలో కూడా అదే సామాజిక వర్గానికి చెందిన నాయకులే రాజీనామాలు చేయడంతో ఈవిషయం రాష్ట్రవ్యాప్తం హాట్ టాపిక్ అయ్యింది.

మహిళలను సూపర్ ఉమెన్‌గా మార్చే ఆహారాలు

ఆఫీసు మరియు ఇంటి పని భారం కారణంగా మహిళలు తరచుగా తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపరు. కాబట్టి క్రమంగా, వారు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు మరియు దీని కారణంగా, అనేక ఆరోగ్య సమస్యలు పెరిగే అవకాశాలు ఉన్నాయి.

పురుషులు కంటే మహిళలకు ఎక్కువ పోషకాలు అవసరం. మహిళలు వయసు పెరిగే కొద్దీ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపకపోతే కండరాల బలహీనత, రక్తపోటు, కాల్షియం లోపం వంటి అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అలాగే, ఋతు నొప్పి, బలహీనత మరియు ఇనుము లోపాన్ని తొలగించడానికి మహిళలు తమ ఆహారాన్ని మార్చుకోవడం మంచిది.

రోజువారీ ఆహారంలో కొన్ని ఆహారాలు చేర్చబడినప్పుడు మహిళల మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి.

గూస్బెర్రీ(ఆమ్ల): గూస్బెర్రీ ఉత్తమ సూపర్ ఫుడ్స్ లో ఒకటి, ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు మరియు ఐరన్‌తో నిండిన గూస్బెర్రీ చర్మాన్ని ప్రకాశవంతంగా ప్రోత్సహిస్తుంది, రోగనిరోధక శక్తిని పెంచుతుంది మరియు మెరుగైన ఐరన్ శోషణలో సహాయపడుతుంది.

ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు మరియు హార్మోన్ల సమతుల్యతను ప్రోత్సహించే సామర్థ్యం దీనిని మహిళల ఆరోగ్యానికి విలువైన ఆహారంగా చేస్తాయి.

ఖర్జూరం: ఖర్జూరంలో అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నందున మహిళల ఆరోగ్యానికి ఒక వరం. ఇనుము సమృద్ధిగా, ఖర్జూరాలు రక్తహీనతతో పోరాడుతాయి, అయితే వాటి ఫైబర్ జీర్ణక్రియలో సహాయపడుతుంది.

ఇందులో ఉండే సహజ చక్కెరలు త్వరగా శక్తిని అందిస్తాయి. అలాగే, ఖర్జూరాలు చర్మ ఆరోగ్యానికి ముఖ్యమైన విటమిన్‌లను కలిగి ఉంటాయి, ఇవి మొత్తం శ్రేయస్సు కోసం రుచికరమైన మరియు పోషకమైన ఎంపిక.

నువ్వు గింజలు: నువ్వులు మహిళల ఆరోగ్యానికి పవర్‌హౌస్‌గా నిలుస్తాయి. ఇందులో కాల్షియం, ఐరన్ మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి ఎముకల ఆరోగ్యాన్ని పెంచుతాయి, రక్తహీనతతో పోరాడుతాయి మరియు యాంటీ ఏజింగ్ ప్రయోజనాలను అందిస్తాయి.

లిగ్నాన్స్ ఉనికి హార్మోన్ల సమతుల్యతకు దోహదం చేస్తుంది, పోషకాహార మద్దతు మరియు మొత్తం శ్రేయస్సు కోసం వెతుకుతున్న మహిళలకు నువ్వులు ఆరోగ్యకరమైన ఆదనంగా ఉంటాయి.

కొబ్బరి: కొబ్బరికాయ స్త్రీల ఆరోగ్యానికి నిధి. ఇది మీడియం చైన్ ఫ్యాటీ యాసిడ్స్‌తో నిండి ఉంది, ఇది జీవక్రియ మరియు శక్తిని పెంచుతుంది. ఎలక్ట్రోలైట్స్ అధికంగా ఉండటం వల్ల ఇవి ఆర్ద్రీకరణకు తోడ్పడతాయి.

చర్మ ఆరోగ్యానికి తోడ్పడే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు మరియు పోషకాలతో, కొబ్బరికాయలు మహిళల మొత్తం శ్రేయస్సును మెరుగుపరచడానికి వివిధ మార్గాల్లో ఉపయోగించవచ్చు.

నలుపు ఎండుద్రాక్ష: నల్ల ఎండుద్రాక్షలో ఐరన్ అధికంగా ఉంటుంది, అవి అలసటతో పోరాడుతాయి మరియు రక్త ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. వాటి సహజ చక్కెరలు శీఘ్ర శక్తిని అందిస్తాయి మరియు యాంటీఆక్సిడెంట్లు చర్మ ప్రకాశానికి దోహదం చేస్తాయి. నల్ల ద్రాక్షను ఆహారంలో చేర్చుకోవడం అనేది మహిళల మొత్తం శ్రేయస్సుకు తోడ్పడేందుకు ఒక తీపి మరియు పోషకమైన మార్గం.

కొబ్బరి పాలతో అందం

కొబ్బరి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కొబ్బరి నుండి మనకు చాలా పోషకాలు లభిస్తాయి. కొబ్బరికాయతో మన అందాన్ని పెంచుకోవచ్చు.

కొబ్బరి నీళ్ళు మరియు కొబ్బరి నూనె రెండూ కొబ్బరి నుండి సులభంగా పొందవచ్చు. మన చర్మ ఆరోగ్యం మరియు జుట్టు ఆరోగ్యంలో కొబ్బరి పాలు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.

కొబ్బరి పాలు చర్మం మరియు జుట్టుకు ఎందుకు మంచివి: కొబ్బరి పాలలో మాయిశ్చరైజింగ్ గుణాలు చాలా ఉన్నాయి. కొబ్బరి పాలు చర్మానికి మంచి మాయిశ్చరైజర్. చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. ఇది చర్మాన్ని మృదువుగా ఉంచడంలో సహాయపడుతుంది.

కొబ్బరి పాలు మాయిశ్చరైజర్ ఎలా తయారు చేయాలి?

కొబ్బరి పాలను మాయిశ్చరైజర్‌గా ఉపయోగించవచ్చు. ఇది చర్మాన్ని మృదువుగా చేయడానికి సహాయపడుతుంది.

ఒక గిన్నె తీసుకుని అందులో అరకప్పు కొబ్బరి పాలు వేయాలి. దీనికి 1 లేదా 2 టీస్పూన్ల గ్లిజరిన్ మరియు 1 టీస్పూన్ రోజ్ వాటర్ కలపండి.

ఇప్పుడు అన్ని వేసి బాగా కలపాలి.

4-5 చుక్కల రోజ్మేరీ ఎసెన్షియల్ ఆయిల్ లేదా లావెండర్ ఆయిల్ మరియు టీ ట్రీ ఆయిల్ కలపండి.

ఇప్పుడు దానిని ఒక కంటైనర్‌లోకి మార్చండి మరియు దానిని చల్లబరచడానికి రిఫ్రిజిరేటర్‌లో ఉంచండి తర్వాత దీన్ని మాయిశ్చరైజర్‌గా ఉపయోగించవచ్చు.

కొబ్బరి పాలు స్క్రబ్: ఒక గిన్నెలో కొద్ది మొత్తంలో ఓట్స్ తీసుకోండి. ఇప్పుడు దానికి 1 లేదా 2 టీస్పూన్ల తేనె కలపండి. తర్వాత అందులో సగం కొబ్బరి పాలు వేసి 20 నిమిషాలు నానన్వాలి. 20 నిమిషాల తర్వాత కొబ్బరి స్క్రబ్ తీసుకుని మీ చర్మంపై అప్లై చేయాలి. తర్వాత 10-15 నిమిషాల తర్వాత స్క్రబ్‌ను సున్నితంగా రుద్దండి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని కడుక్కోవాలి. ఈ స్క్రబ్ మీ ముఖం మరియు జుట్టు కుదుళ్లను శుభ్రపరుస్తుంది. ఇది మొటిమలను నివారించవచ్చు. ఈ స్క్రబ్‌తో మెరిసే చర్మాన్ని పొందవచ్చు. మీరు దీన్ని మీ తలకు స్క్రబ్‌గా కూడా ఉపయోగించవచ్చు.

కొబ్బరి పాలు కండీషనర్: జుట్టు మృదువుగా మెరుస్తూ ఉండాలంటే కొబ్బరి పాల కండీషనర్ బెస్ట్. ఒక కప్పు కొబ్బరి పాలను తీసుకుని అందులో 2 టీస్పూన్ల నిమ్మరసం, 1 టీస్పూన్ అలోవెరా జెల్ కలపాలి. తర్వాత జుట్టును కడగడానికి తేలికపాటి షాంపూని ఉపయోగించండి. తర్వాత ఈ కొబ్బరి పాల కండీషనర్‌ని తీసుకుని మీ జుట్టుకు పట్టించాలి. ఈ కండీషనర్ మీ జుట్టును మృదువుగా మరియు మెరిసేలా చేస్తుంది. కొబ్బరి పాలు సహజమైన కన్డిషనర్‌గా పనిచేస్తాయి. కొబ్బరి పాలు సురక్షితమైనవి మరియు ప్రభావవంతమైనవి.

కొబ్బరి పాల వల్ల కలిగే ప్రయోజనాలు: కొబ్బరి పాలు శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. చర్మానికి ఉపశమనం కలిగించడానికి ఉపయోగిస్తారు. ఎగ్జిమా మరియు సోరియాసిస్ వంటి చర్మ వ్యాధులను దూరం చేయడంలో సహాయపడుతుంది. కొబ్బరి పాలలోని ఆరోగ్యకరమైన కొవ్వులు చర్మాన్ని హైడ్రేట్ చేయడానికి సహాయపడతాయి.

కొబ్బరి పాలలో విటమిన్ సి, ఇ, బి1, బి3, బి5 మరియు బి6 మరియు ఐరన్, సెలీనియం, కాల్షియం, మెగ్నీషియం మరియు ఫాస్పరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది చర్మం మంచి ఛాయతో మరియు కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. కొబ్బరి పాలలో ఆరోగ్యకరమైన ప్రోటీన్లు ఉంటాయి. ఇది జుట్టును బలోపేతం చేయడానికి సహాయపడుతుంది.

ప్రొటీన్ అతిగా తీసుకుంటున్నారా?

ఆరోగ్యంగా ఉండటానికి ప్రొటీన్ అత్యవసరం. కణజాలాల తయారీ, మరమ్మతు, దృఢత్వంలో ప్రొటీన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఎంజైములుగా పనిచేస్తూ ఒంట్లో జరిగే రకరకాల రసాయన చర్యలకు తోడ్పడుతుంది. ప్రొటీన్ ఆరోగ్యానికి మేలు చేస్తుందనే ఉద్దేశంతో కొంతమంది.. వారి హై ప్రొటీన్ డైట్ తీసుకుంటూ ఉంటారు. ప్రొటీన్ ఎక్కువగా తీసుకుంటే.. కార్బ్స్‌ను తగ్గిస్తుందని, శరీరం పోషకాలు, ఫైబర్‌ను గ్రహించుకోలేదని, జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. హై ప్రొటీన్ డైట్ తీసుకుంటే.. దీర్ఘకాలంలో శరీరంపై దుష్ప్రభావం చూపుతుందని నిపుణులు అంటున్నారు.

ఎంత ప్రొటీన్ తీసుకోవాలి..?

రోజుకు మనం ఎంత ప్రొటీన్ తీసుకోవాలనేది.. వయస్సు, లింగం, కార్యాచరణ, ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుంది. శారీరక శ్రమ ఎక్కువ చేయని వారు రోజుకు ప్రతి కిలోగ్రాము శరీర బరువుకు కనీసం 0.8 గ్రాముల ప్రొటీన్ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రతిరోజూ ఒక గంటకు పైగా తీవ్రత స్థాయి వ్యాయామాలు చేసే వారు, ప్రతి రోజు కిలో శరీర బరువుకు 1.2 - 1.7 గ్రాముల వరకు ప్రొటీన్ తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నారు.

బరువు పెరుగుతారు..

ప్రొటీన్ డైట్ తీసుకుంటే బరువు తగ్గుతారని నిపుణులు సూచిస్తుంటారు. అయితే, మన డైట్‌లో మితిమీరి ప్రొటీన్ తీసుకుంటే.. బరువు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. ప్రొటీన్ అతిగా తీసుకుంటే.. శరీరం దాన్ని కొవ్వుగా స్టోర్ చేసుకుంటుంది, దాలని అమైనో యాసిడ్స్ బయటకు వెళ్లిపోతాయి. ఇది కాలక్రమేణా బరువు పెరిగే అవకాశం ఉంది. ప్రత్యేకించి, మీరు ప్రొటీన్ తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నప్పుడు ఎక్కువ కేలరీలు తీసుకుంటే.

కిడ్నీలను దెబ్బతీస్తుంది..

హై ప్రొటీన్ డైట్.. కిడ్నీలను దెబ్బతీస్తుంది. ప్రొటీన్లను తయారు చేసే అమైనో ఆమ్లాలలోని అధిక నైట్రోజన్ కారణంగా ఇది సంభవిస్తుంది. కిడ్నీలు దెబ్బతింటే.. ప్రొటీన్ జీవక్రియ, అదనపు నైట్రోజన్, శరీరంలోని వ్యర్థాలను తొలగించడానికి చాలా కష్టపడాల్సి ఉంటుంది.

క్యాన్సర్ ముప్పు పెరుగుతుంది..

హై ప్రొటీన్ ఆహారాలు, ముఖ్యంగా రెడ్ మీట్ క్యాన్సర్ ముప్పును పెంచుతుందని నిపుణులు

చెబుతున్నారు. రెడ్, ప్రాసెస్ చేసిన మాంసాన్ని ఎక్కువగా తింటే కొలొరెక్టల్, బ్రెస్ట్, ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే ముప్పు పెరుగుతుందని నిపుణులు అంటున్నారు.

గుండె సమస్యల ముప్పు పెరుగుతుంది..

హై ప్రొటీన్ డైట్ ఎక్కువగా తీసుకుంటే.. గుండె సమస్యల ముప్పు పెరుగుతుందని అంటున్నారు. రెడ్ మీట్, ఫుల్ ఫ్యాట్ డైరీ ఫుడ్స్‌లో ఉండే.. సంతృప్త కొవ్వు, కొలెస్ట్రాల్ కారణంగా గుండె జబ్బుల ముప్పు పెరుగుతుందని చెబుతున్నారు. అధ్యయనాల ప్రకారం, ఈ ఆహారాలు ముఖ్యంగా మహిళల్లో కరోనరీ హార్ట్ డిసీజ్ ప్రమాదాన్ని పెంచుతాయి.

శీతాకాలంలో వాకింగ్ చేస్తున్నారా?

నడక.. వ్యాయామాల్లో ఇంత తేలికైంది మరోటి లేదు. వాకింగ్ హృదయనాళ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, కండరాలను బలోపేతం చేయడానికి, బరువును కంట్రోల్‌లో ఉంచే.. లో ఇన్‌టెన్సిటీ వర్క్‌అవుట్. రెగ్యులర్ వాకింగ్ మానసిక ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఒత్తిడిని తగ్గించడానికి, మానసిక స్థితిని మెరుగుపరచడానికి కూడా తోడ్పడుతుంది. అయితే, శీతాకాలంలో చలి, బద్ధకం కారణంగా వాకింగ్‌ను చాలామంది నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు. అయితే, ఈ సీజన్‌లో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటూ వాకింగ్ చేస్తే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు అంటున్నారు. చల్లని వాతావరణం అదనపు ప్రయోజనాలు అందిస్తుంది, క్యాలరీలను బర్న్ చేస్తుంది, రోగనిరోధక వ్యవస్థను ప్రేరేపిస్తుంది.

మానసిక స్థితిని పెంచుతుంది.. శీతాకాలంలో వాకింగ్ చేస్తే.. సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్‌ని ఎదుర్కోవడానికి, మానసిక స్థితిని మెరుగుపరచుకోవడానికి గొప్ప మార్గం. వాకింగ్.. "ఫీల్-గుడ్" హార్మోన్లుగా పిలిచే ఎండార్ఫిన్‌ల విడుదలను ప్రోత్సహిస్తుంది. ఆందోళన, నిరాశను తగ్గించడానికి సహాయపడుతుంది.

రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది.. చలికాలంలో రోజు వాకింగ్ చేస్తే.. రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. బలుబు, ఫ్లు,ఇన్ఫెక్షన్లు ఇతర అనారోగ్యాల బారిన పడకుండా తోడ్పడుతుంది. వాకింగ్ రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది, రోగనిరోధక కణాలను మరింత సమర్థవంతంగా శరీరం అంతటా ప్రయాణించేలా చేస్తుంది.

బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది.. వాకింగ్ అనేది.. లో ఇన్‌టెన్సిటీ వర్క్‌అవుట్. ఇది బరువును నియంత్రించడానికి, శీతాకాలంలో బరువు పెరగకుండా నిరోధించడానికి సహాయ పడుతుంది. వాకింగ్ కేలరీలను బర్న్ చేస్తుంది, జీవక్రియను మెరుగుపరుస్తుంది. ఫిట్‌నెస్‌ను మెరుగుపరుస్తుంది.

హైపర్‌టెన్షన్‌ను తగ్గిస్తుంది.. శీతాకాలంలో వాకింగ్ చేస్తే.. హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గుండెకు రక్తప్రసరణను పెంచుతుంది, ధమనుల పనితీరును మెరుగుపరుస్తుంది. గుండె సమస్యలు ముప్పును తగ్గిస్తుంది.

ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరుస్తుంది.. శీతాకాలంలో వాకింగ్ చేస్తే.. ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది, శ్వాసకోశ కండరాలను బలోపేతం చేస్తుంది. ఇది ఆక్సిజన్ తీసుకోవడాన్ని పెంచుతుంది, ఊపిరితిత్తుల నుంచి వ్యర్థ పదార్థాలను మరింత సమర్థవంతంగా తొలగించడానికి సహాయపడుతుంది.

ఎముకలను దృఢంగా ఉంచుతుంది.. నడక ఎముకలను బలపరుస్తుంది, బోలు ఎముకల వ్యాధి ముప్పును తగ్గిస్తుంది. చలికాలంలో నడక ఎముకల సాంద్రతను మెయింటైన్ చేయడానికి, పెంపొందించడానికి, ఎముకలు పగుళ్లు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వారానికి ఐదారు కిలోమీటర్లు నడవటం కీళ్లవాపు నివారణకూ తోడ్పడుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. నడవటం వల్ల కీళ్లు.. ముఖ్యంగా ఎక్కువగా అరిగిపోయే అవకాశమున్న మోకీళ్లు, తుంటి కీళ్లు, వాటి చుట్టూ ఉండే కండరాలు బలోపేతమవుతాయి. కీళ్లు బరుసుకుపోవటం తగ్గి, కదలికలు సాఫీగా సాగుతాయి. ఇవన్నీ కీళ్ల నొప్పుల బారినపడకుండా చూసేవే.

మెదడు పనితీరును పెంచుతుంది.. శీతాకాలం రోజూ నడవడం వల్ల అభిజ్ఞా పనితీరును మెరుగుపరుస్తుంది. వాకింగ్ మెదడుకు రక్త ప్రసరణను పెంచుతుంది, జ్ఞాపకశక్తిని పెంచుతుంది, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఏకాగ్రతను కూడా పెంచుతుంది.

నిద్ర నాణ్యతను పెంచుతుంది.. చలికాలంలో వాకింగ్ చేయడం వల్ల.. నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. ఇది సెరోటోనిన్ విడుదలను ప్రోత్సహిస్తుంది, ఇది నిద్రను నియంత్రించే హార్మోన్. ఇది సిర్కాడియన్ రిథమ్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది.

విటమిన్ డి స్థాయిలను పెంచుతుంది.. చలికాలంలో సూర్యరశ్మికి తక్కువగా ఉంటుంది. దీంతో శరీరంలో విటమిన్ డి స్థాయిలు తగ్గుతాయి. శీతాకాలంలో పగటిపూట ఆరుబయట నడవడం విటమిన్ డి ఉత్పత్తిని పెంచుతుంది, ఇది ఎముకల ఆరోగ్యానికి, రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి, మనం యాక్టివ్‌గా ఉండటానికి సహాయపడుతుంది.

పిల్లలు గుక్కపట్టి ఏడుస్తున్నారా?



పసి పిల్లలు చాలా సున్నితంగా ఉంటారు. తల్లిదండ్రులు ప్రతి క్షణం వారిని కనిపెట్టుకుంటూ, జాగ్రత్తగా చూసుకోవలసి ఉంటుంది. నిద్రపోయేటప్పుడూ, పాలిచ్చే టప్పుడూ, ఆడుకునేటప్పుడూ, ఏడ్చేటప్పుడూ ఇలా ప్రతిక్షణం వాళ్లను కంటికి రెప్పలా కాపాడుతూ ఉండాలి. పిల్లలు ఏడిస్తే తల్లి మనస్సు తల్లడిల్లిపోతుంది. కొన్ని సార్లు పసి పిల్లలు గుక్కపెట్టి ఏడుస్తూ ఉంటారు. ఇలాంటప్పుడు తల్లిదండ్రులు చాలా కంగారు పడుతుంటారు. పిల్లలు ఏడుస్తూ శ్వాస తీసుకోవడం ఆపేస్తారు. కొన్నిసార్లు నీలి రంగులోకి కూడా మారిపోతుంటారు. ఇది చూసి తల్లిదండ్రులు చాలా భయపడు తుంటారు. పిల్లలు గుక్కపట్టి ఏడవటం, ఊపిరి తీసుకోకుండా ఏడవటం సాధారణ సమస్య. ఇది దాదాపు 60 శాతం మంది పిల్లలలో కనిపిస్తుందని అన్నారు. మీ చిన్నారి ఇలాగే ఏడుస్తుంటే ఈ పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలో మీరు తెలుసుకోవాలసి ఉంటుంది. మీ పిల్లలు గుక్కపట్టి ఏడుస్తున్నప్పుడు వారిని ఊపిరి పీల్చుకునేలా చేయాలో చూద్దాం.

బ్రీత్ హోల్డింగ్ సిండ్రోమ్: పిల్లలు గుక్కపెట్టి ఏడవటాన్ని బ్రీత్ హోల్డింగ్ సిండ్రోమ్ లేదా బ్రీత్ హోల్డింగ్ స్పెల్ అని అంటారు. ఈ పరిస్థితి ఎక్కువగా 2 నెలల నుంచి 2 సంవత్సరాల మధ్య పిల్లల్లో కనిపిస్తుంది. బ్రీత్ హోల్డింగ్ సిండ్రోమ్ అనేది పిల్లలు ఏడుస్తూ ఊపిరి పీల్చుకోవడం మర్చిపోయే పరిస్థితి. ఇది 1 నుంచి 2 నిమిషాల వరకు జరగవచ్చు. కొన్నిసార్లు పిల్లల పెదవులు, ముఖం నీలం రంగులోకి మారుతుంది. ఈ సమయంలో, పిల్లలు ఏడుస్తున్నట్లు నోరు తెరుస్తారు, కానీ శబ్దం చేయరు.

మేల్కొన్నప్పుడు ఇది జరుగుతుంది :

బ్రీత్ హోల్డింగ్ సిండ్రోమ్‌లో కొన్నిసార్లు పిల్లలు స్పృహ కోల్పోయే అవకాశం ఉంది. పిల్లలు తిరిగి నార్మల్ అవ్వడానికి 2 నిమిషాలు పడుతుంది. బ్రీత్ హోల్డింగ్ సిండ్రోమ్ వాళ్ల మేల్కొన్ని ఉన్నప్పుడే.. జరుగుతుంది.

పిల్లల గుక్కపట్టి ఏడుస్తున్నప్పుడు ఏమి చేయాలి?

పిల్లలు గుక్కపట్టి ఏడుస్తున్నప్పుడు, వాళ్లు శ్వాస తీసుకోవడం ఆపేస్తే.. వాళ్లను ఒకవైపుకు తిప్పండి. ఈ సమయంలో ఎట్టిపరిస్థితుల్లో ఎత్తుకోవద్దు. వెంటనే వాళ్లు భుజాలపై చిన్నగా తడమాలి, ఇలా చేస్తే.. ఊపిరి పీల్చుకోవడం స్టార్ట్ చేస్తారు.

ఐరన్ లోపం ఉండే: మీ పిల్లల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంటే ఐరన్ లోపం ఉండే అవకాశం ఉంది. మీరు వైద్యులను సంప్రదించి, ఐరన్ సప్లిమెంట్స్ ఇవ్వడం మేలు.

మధుమేహాన్ని కట్టడి చేసే ఆవాలు



మధుమేహం వ్యాధితో బాధపడేవారు చాలా మంది ఉన్నారు. దీనికి శాశ్వత పరిష్కారం లేదు. అయితే కొన్ని ఆహార నియమాలను పాటించడం ద్వారా దానిని నియంత్రించవచ్చు. ఈ వ్యాధికి ఆవాలు దివ్యౌషధంగా పని చేస్తాయి. వీటితో కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసు కుందాము. కప్పు ఆవాలను పొడి చేసుకుని కొద్దిగా నూనె కలిపి ఇడ్లీ, దోసె వంటి వాటికి సైడ్‌డిష్‌గా తింటే మేలు చేస్తుంది. ఆవాల పొడికి ఉల్లి ముక్కలు, అల్లం పేస్ట్, ఉప్పు, చిటికెడు పసుపు వేసి వేయించి తీసుకుంటే మధుమేహం అదుపులో ఉంచవచ్చు.

ఆవాల పొడిని రోజుకు మూడు పూటలా స్పూన్ మోతాదులో తీసుకుంటే రక్తంలోని షుగర్ లెవల్స్ కంట్రోల్స్ ఉంటాయి. ఆవాలలోని విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్, మినరల్స్ జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో దోహదపడతాయి. శరీరానికి అవసరమైన పోషక విలువలను అందించి రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

ఆవాలను నెయ్యితో వేయించి అందులో కొద్దిగా ఉప్పు, కరివేపాకు చేర్చి పొడిలా చేసుకుని తింటే మధుమేహం అదుపులో వుంటుంది. కప్పు పెరుగులో కొద్దిగా ఆవాల పొడి, ఉప్పు, కొత్తిమిర వేసి తింటే రక్తప్రసరణ సాఫీగా జరుగుతుంది. తరచుగా ఆవాలతో చేసిన ఆహార పదార్థాలు తీసుకుంటే ఎలాంటి అనారోగ్య సమస్యలైనా తొలగిపోతాయి.

పాఠశాలలో సొంత నిధులతో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తా... రత్నాకర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కశింకోట మండలం పరవాడపాలెం గ్రామంలో శుక్రవారం ఉదయం వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ పర్యటించారు. ముందుగా గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన రత్నాకర్‌కు గ్రామ పెద్దలు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ఇక్కడ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఫర్నిచర్ ఉందని, అయితే సిబ్బందికి టేబుల్స్ అవసరమని హెచ్ఎం త్రినాథకుమారి వివరించారు. దీంతో పాఠశాలకు అవసరమైన టేబుల్స్ మరియు ఫ్యాన్లు టేబుల్స్ తన సొంత నిధులతో అందిస్తామని రత్నాకర్ హామీ ఇచ్చారు. అలాగే ఇక్కడ ఫ్లాట్ లెవల్‌లో నిలిపివేయిన భవనానికి గచ్చులు చేయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో అద్దె భవనంలో ఉంటున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని పాఠశాలలో గల ఒక భవనంలోకి మార్పిస్తామని, ఆ భవనానికి అవసరమై 4 ఫ్యాన్లు, లైట్లు తన సొంత నిధులతో ఏర్పాటు చేస్తామని రత్నాకర్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అలాగే పాఠశాలలో వంటశాల, టాయ్‌లెట్స్ పరిశీలించారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ కృష్ణుని దేవాలయానికి తన సొంత నిధులతో బరన్ గ్రిల్స్ ఏర్పాటు చేస్తామని రత్నాకర్ హామీ ఇచ్చారు. గ్రామంలో అన్నివీధుల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తామని, మీకు ఎటువంటి అవసరమున్న వాటిని తన దృష్టికి తీసుకువస్తే వాటిని తీర్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో నిరుపయోగంగా ఉన్న కమ్యూనిటీ హాలును అభివృద్ధి పరచుకొని వినియోగంలోకి తీసుకురావాలని గ్రామ పెద్దలను కోరారు. అలాగే గ్రామంలో రేకుల షెడ్డులో నివాసం ఉంటున్న కుటుంబాలను కలిసి మీకు ప్రభుత్వం నుంచి ఇళ్లు మంజూరు అయిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మీరు ఇళ్లు నిర్మించుకొంటే ప్రభుత్వం నుంచి లక్ష80వేల రూపాయలు మంజూరు అవుతాయని ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో ఇటీవల ప్రమాదానికి గురై గాయాలపాలైన కరగాన కుమారి, ఎలమంచిలి పీరునాయుడు కుటుంబాలను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బలిజ ముసిలినాయుడు, గొంతిన లోవఅప్పారావు, స్కూల్ కమిటీ చైర్మన్ భర్తికాన రమణ, హెచ్ఎం త్రినాథకుమారి తోపాటు మాజీ ఎంపీటీసీ వేగి దొరబాబు, బెజవాడ రాజు, కొయిలాడ నాగు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

మళ్ళీ కరోనా లక్షణాలు

విశాలాక్షినగర్, (విశాఖ సమాచారమ్): ఇదివరకు కోవిడ్ 19 బారిన పడిన వారు, కోవిడ్ టీకా వేయించుకున్న వారు, ఏదైనావ్యాధి చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్ళ వలసి వస్తే, వైద్యునికి మీరు వేయించుకున్న టీకా పేరు,వివరాలు తప్పకుండా తెలియచేయండి.

ఇదివరకు టీకా వేయించుకున్నవారు కరోనా బారిన పడ్డ వారికి దుష్ప్రభావాలు బయటపడుతున్నాయి.

ఉదాహరణకు తుంటి ఎముక అరిగి ఇబ్బంది పెట్టటం, దీనికి ఫీమర్ రొటేటింగ్ ఆస్టియోక్లామీ అనే శస్త్ర చికిత్స ద్వారా ఆర్తో పెడిక్ వైద్యులు ఉపసమనం కలిగిస్తున్నారు.

మళ్ళీ కరోనా అలజడి చేస్తుంది, వైద్యుల సూచనలు పాటించండి.

ఏపీకి కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు

ఢిల్లీ: ఏపీకి ముందస్తు ఎన్నికలు లేనట్లే? అని స్పష్టమవుతోంది. ఈ మేరకు ఏపీకి కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏపీ అసెంబ్లీ గడువు జూన్ 16తో ముగుస్తుందని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది.. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారుల బదిలీలపై కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు ఇచ్చింది.. ఏపీతో పాటు 2024లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న అరుణాచల్ ప్రదేశ్,సిక్కిం,ఒడిస్సా రాష్ట్రాలకు ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. మూడేళ్లకు పైగా ఒకే చోట పనిచేసిన అధికారులను వెంటనే బదిలీచేయాలని ఈసీ పేర్కొంది.సొంత జిల్లాల అధికారులను కూడా వేరే జిల్లాలకు బదిలీ చేయాలని స్పష్టం చేసింది. పోలీసు అధికారులతో సహా ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులందరికీ ఈ నిబంధన వర్తిస్తుందని సీఈసీ పేర్కొంది.

తెలుగుదేశం పార్టీ బలోపేతానికి చర్యలు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం టిడిపి కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు లతో నియోజవర్గం ఇంచార్జ్ బోనెల విజయ్ చంద్ర బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి నుంచి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసే విధంగా నాయకులు కార్యకర్తలు సైనికుల పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనై యస్ ఆర్ అరాచకాలకు చరమగీతం పాడాలన్నారు.వై సి పి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇంతవరకుఅభివృద్ధి నియోజకవర్గం లో ఎక్కడ జాడ లేదన్నారు. జగన్ సంక్షేమ పాలన తీసుకుని వస్తామని సంకోభ పాలన తీసుకుని వచ్చారన్నారు. జగన్ ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమం లో టి డి పి కార్యకర్తలు పోల సత్యన్నారాయణ, గొట్టాపు వెంకట నాయుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న విద్యాదీవెన క్రింద రూ.10.41 కోట్లు జమ

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జగనన్న విద్యా దీవెన పథకం క్రింద జిల్లాలో 2022-23 త్రైమాసికానికి సంబంధించి 16,033 మంది విద్యార్థులకు రూ.10,40,93,202 కోట్లు తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి భీమవరంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో జగనన్న విద్యా దీవెన నిధులను బటన్ నొక్కి జమ చేశారు. జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా ఎస్.సి., ఎస్.టి., బి.సి., ఇబిసి, ముస్లిం, కాపు, క్రిస్టియన్ విద్యార్థుల చదువుకు అయ్యే పూర్తి ఖర్చు/ఫీజులు ప్రభుత్వమే భరిస్తుంది. వర్చువల్ విధానంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జాయింట్ కలెక్టర్ ఆర్ గోవింద రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడిన తరగతులకు చెందిన 9,534 మంది విద్యార్థులకు 6,53,56,353 రూపాయలు, షెడ్యూల్డు తెగలకు చెందిన 3,413 మంది విద్యార్థులకు 1,57,52,457 రూపాయలు, షెడ్యూల్డు కులాలకు చెందిన 2391మంది విద్యార్థులకు 1,75,97,097 రూపాయలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన 480 మంది విద్యార్థులకు 37,32,160 రూపాయలు, కాపు కులానికి చెందిన 175 మంది విద్యార్థులకు 13,46,904 రూపాయలు, ముస్లిం మైనారిటీకి చెందిన 29 మంది విద్యార్థులకు 2,21,877 రూపాయలు, క్రిస్టియన్ మైనారిటీకి చెందిన 11 మంది విద్యార్థులకు 86,354 రూపాయలు విద్యాదీవెన నిధులు విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ అవుతుందన్నారు. పార్వతీపురం నియోజకవర్గంలో 4,296 మంది విద్యార్థులకు 3,04,78,459 రూపాయలు, కురుపాం నియోజక వర్గంలో 4,229 మంది విద్యార్థులకు 2,58,82,964 రూపాయలు, పాలకొండ నియోజకవర్గంలో 4,304 మంది విద్యార్థులకు 2,70,25,335 రూపాయలు, సాలూరు నియోజకవర్గంలో 3,204 మందికి 2,04,07,444రూపాయలు వెరసి 16,033 మంది విద్యార్థిని విద్యార్థులకు 10,40,93,202 రూపాయలు జమ అవుతుందని ఆయన వివరించారు.విద్యా దీవెన నమూనా చెక్కును జాయింట్ కలెక్టర్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ సాధికారత అధికారి ఎస్ కృష్ణ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యున్నతికి అండగా నిలబడతాం

పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కిషోర్ వెల్లడి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కాలేజ్ విద్యార్థులకు మెరుగైన సదుపాయాల కోసం తెలుగు దేశం యువ నేత ఆదారి కిషోర్ కుమార్ అనకాపల్లి ఏఎంఏఎల్ కాలేజ్ కి . 20 వేలు విరాళం అందించారు. శుక్రవారం తన జన్మదినోత్సవం సందర్భంగా తాను చదువుకున్న కళాశాల అభివృద్ధి కోసం ఈ విరాళాన్ని కళాశాల ప్రిన్సిపాల్, నిర్వాహకులకు అందించారు.

ఈ సందర్భంగా. కిషోర్ కుమార్ మాట్లాడుతూ తాను విద్యార్థి గా ఓనమాలు దిద్దుకున్నది ఇక్కడేనని, తాను నేడు సమాజంలో నాయకునిగా ఎదగడానికి ఇక్కడే బీజం పడిందన్నారు.

ఈ కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షునిగా ఎదిగానని, తదుపరి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో సైతం విద్యార్థి సంఘం అధ్యక్షునిగా ఎన్నికైనట్టు తెలిపారు. తాను చదువుకున్న కళాశాలలోని విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ లభించడం కోసం సంపూర్ణ సహకారం అందిస్తానని తెలియ చేశారు.విద్యార్థులకు సాంకేతిక పరమైన శిక్షణ కూడా ఏర్పాటు చేసి, అతి త్వరలోనే విద్యార్థుల ఉపాధి కోసం జాబ్ మేళా నిర్వహిస్తామని తెలిపారు.

అనంతరం కళాశాల ప్రిన్సిపల్ గల్లా జయబాబు, యాజమాన్యం, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు బొడ్డేటి అప్పారావు, సూపరింటెండెంట్ అనురాధ, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరక్టర్ కే వి ఎస్ నాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు ఆదారి కిషోర్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేసారు.

ట్రాఫిక్ చలానా డిస్కౌంట్ మేళాకు భారీ రెస్పాన్స్..

కారణం ఏదైనా.. హైదరాబాద్ మహానగరంలో వాహనం నడిపే వారందరికీ ట్రాఫిక్ చలానాల చేదు అనుభవం గురించి తెలిసిందే. ఎంతో అప్రమత్తంగా ఉంటే తప్పింది.. చలానా పోటును తప్పించుకునే పరిస్థితి ఉండదు. అయితే.. ఇటీవల పెండింగ్ ట్రాఫిక్ చలానాల్ని క్లియర్ చేసుకునేందుకు ఏలుగా తెలంగాణ వ్యాప్తంగా క్లియరెన్స్ మేళాను ప్రకటించటం తెలిసిందే. భారీ డిస్కౌంట్లతో తమ వాహనాలకు ఉన్న ట్రాఫిక్ చలానాల్ని క్లియర్ చేసుకునే సదుపాయాన్ని పౌరులు వినియోగించుకుంటున్నారు.

పెండింగ్ చలానాలపై డిస్కౌంట్ సదుయానికి భారీ ఎత్తున స్పందన లభిస్తోంది. ఈ మేళాను ప్రకటించిన రెండు రోజులకే ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 9.61 లక్షల చలానాలు చెల్లింపులు జరిగాయని చెబుతున్నారు. దీంతో.. రాష్ట్ర ఖజానాకు రూ.8.44 కోట్ల ఆదాయం లభించింది. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 3.54 లక్షల చలానాలకు రూ.2.62 కోట్లు.. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 1.82 లక్షల చలానాలకు రూ.1.8 కోట్లు.. రాచకొండ కమిషనరేట్ పరిధిలో 93 వేల చలానాలకు రూ.76.79 లక్షల ఆదాయం వచ్చినట్లుగా పేర్కొన్నారు.

అయితే.. భారీగా వస్తున్న స్పందన కారణంగా చెల్లింపులు జరిపే సమయంలో ఈచలానా వెబ్ సైట్ తరచూ హ్యాంగ్ అవుతోంది. ఒకవేళ.. వెబ్ సైట్ మరింత ఎఫెక్టివ్ గా పని చేసి ఉందే.. చలానాలు మరిన్ని క్లియర్ అయ్యేవని చెబుతున్నారు. మంగళవారం విడుదలైన జీవో ప్రకారం టూవీలర్లు.. త్రీ వీలర్ల మీద పెండింగ్ చలానాలకు 80 శాతం.. ఫోర్ వీలర్స్.. ఇతర హెవీ వెహికిల్స్ మీద పెండింగ్ లో ఉన్న చలానాలకు 60 శాతం.. ఆర్టీసీ బస్సులు.. ఇతర ప్రభుత్వ వాహనాల మీద ఉన్న పెండింగ్ చలానాలకు 90 శాతం డిస్కౌంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

రెండు రోజుల వ్యవధిలో క్లియర్ అయిన చలానాల్లో అత్యధికంగాహైదరాబాద్ మహానగరానిదే కాపటం గమనార్హం. మహానగరంలో పోలిస్తే.. జిల్లాల్లో పెండింగ్ చలానా క్లియరెన్సు మేళాకు అంత ఆదరణ లేంటున్నారు. గతంలో నిర్వహించిన ఈ మేళా పూర్తి అయ్యే నాటికి అప్పటి ప్రభుత్వానికి రూ.300 కోట్ల ఆదాయం రాపటం తెలిసిందే. ఇదిలా ఉండే.. మీ వాహనం మీద ఎన్ని చలానాలు పెండింగ్ ఉన్నాయి? చెల్లించాల్సిన మొత్తం ఎంత? డిస్కౌంట్ అనంతరం ఎంత? లాంటి వివరాలు తెలుసుకోవాలంటే.. సింపుల్ గా https://echallan.tspolice.gov.in/publicview ఈ లింకు క్లిక్ చేస్తే ఆ వివరాలు మీకు అందుబాటులోకి వస్తాయి. ఇంకెందుకు ఆలస్యం.. చెక్ చేసుకోండి.

క్రిటికల్ కేర్ బ్లాక్ లకు శంకుస్థాపన చేసిన కేంద్రమంత్రి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో 14 క్రిటికల్ కేర్ బ్లాకులు, 7 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్ సెంటర్లను మంజూరు చేసిన నేపథ్యంలో శుక్రవారం విజయవాడ జి జి హెచ్ అసుపత్రి లో కేంద్ర మంత్రి మన్ సుఖ్ మాండవీయ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరిగింది.అందులో భాగంగా వర్చువల్ విధానంలో జరిగిన అనకాపల్లి జిల్లా ఎన్టీఆర్ అసుపత్రి నందు సుమారు 22.5 కోట్ల నిధులతో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ విజయవాడ నుంచి చరవాణి ద్వారా మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అదేవిధంగా అనకాపల్లి జిల్లా అసుపత్రి కి క్రిటికల్ కేర్ బ్లాక్ మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి కి, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయ కి, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజినికి అనకాపల్లి జిల్లా వాసుల తరపున ఎంపీ సత్యవతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ కృష్ణ బాబు మేయర్ భాగ్యలక్ష్మిపార్లమెంట్ సభ్యులు కేశినేని నాని , శాసనసభ్యులు మల్లాది విష్ణు , కమిషనర్ నివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలోకి భారీగా చేరిన యువత

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): టిడిపిలో చేరికలు పార్వతీపురం నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎవరూ చేయలేని విధంగా అందరి మనసులు గెలుచుకుంటూ పోతున్న ఇంఛార్జి బోనేల విజయ్ చంద్ర పార్వతీపురం నియోజకవర్గం గోపాలపురం గ్రామం నుండి టిడిపి పై ఉన్న నమ్మకాన్ని, యువత తమ యొక్క భవిష్యత్తు టిడిపి తోనే అది సాధ్యపడుతుందని, గ్రహించిన యువత టిడిపి ఇంఛార్జి బోనేల విజయ చంద్ర ఆధ్వర్యంలో కండువాలు వేసుకోవడం జరిగినది,గురువారం కొన్ని వాట్స్‌అప్ గ్రుప్లో గోపాలపురం గ్రామంలో ఎలక్షన్ కి ముందే క్లీన్ షిప్ నైనిపి చేసింది అన్నారు. శుక్రవారం ఈ విధంగా టిడిపి కండువాలు గోపాలపురం గ్రామ ప్రజలు, యువకులు కండువాలు వేసుకున్నారు. యువత గ్రామ ప్రజలు యొక్క కష్టాలు చెప్పుకోవ డానికి అని వైసీపీ పార్టీ ఆఫీస్ కి వెళ్ళగా అక్కడ నాయకులు పార్టీ కండువాలు వేశారు. ఇంతకుముందు నిడగల గ్రామంలో కూడా ఇదే విధంగా జరిగినది.ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ మాకైతే ఇష్టం లేదు. వాలంటరీ జాబును వదులుకున్నా మాకు టిడిపి అంటే అభిమానం .టిడిపి తోనే ఉంటాం టిడిపికే పని చేస్తాం.టిడిపి నే 2024లో గెలిపించుకుంటామన్నారు.ఈ కార్యక్రమం లో టి డి పి కార్యకర్తలు లు, పోల సత్యనారాయణ, గొట్టాపు వెంకటనాయుడు,కె నారాయణరావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రసవాలు ఎక్కువ శాతం ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో జరిగే ప్రసవాలు ఎక్కువగా ప్రభుత్వ డాక్టర్ల పర్యవేక్షణలో ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరగాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వైద్య ఆరోగ్య శాఖ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కేసులు కూడా ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులలోనే చికిత్స చేయాలన్నారు. కష్టతరమైన కాన్పుకు అవకాశం ఉండే గర్భవతులను ముందుగానే ఆసుపత్రులకు తీసుకురావాలన్నారు. అదేవిధంగా స్టాఫ్ నర్స్ ఆశ కార్యకర్తలు వారికి ముందస్తు చికిత్సలను గురించి ముందస్తు జాగ్రత్తలను గూర్చి పూర్తి అవగాహన కలిగించాలన్నారు. తల్లి బిడ్డలు క్రమంగా ఉండే సుఖప్రసవాలు జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తగిన చికిత్స పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు. డాక్టర్లు వైద్య సిబ్బంది గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ హేమంత్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ యస్.శ్రీనివాసరావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి అనంతలక్ష్మి, ఆంధ్ర మెడికల్ కాలేజ అసిస్టాంట్ ప్రొఫెసర్ డాక్టర్ యం.యమున అనకాపల్లి నర్సీపట్నం జిల్లా అసుపత్రుల సూపరింటెండెంట్, చోడవరం, మునగపాక, నర్సీపట్నం, గోలుగొండ, ఎలమంచిలి ప్రాంతీయ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు ఇతర డాక్టర్లు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు ఏయూ విద్యార్థుల ఎంపిక

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దేశ రాజధానిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్‌లో పాల్గొనడానికి ఏయూకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ఏయూ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ తెలిపారు. ఏయూ పరిధిలోని ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సెయింట్ జోసఫ్ కళాశాల విద్యార్థిని కె.కేదార్రి, ఎం.ఆర్ కళాశాల విద్యార్థిని ఎస్.కళ్యాణిలు ఎంపికయ్యారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పది మంది విద్యార్థులు ఎంపిక కాగా వీరిలో ఏయూ నుంచి ఇద్దరు విద్యార్థులు ఉన్నారన్నారు. వీరికి జనవరి 1 నుంచి ఢిల్లీలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. నెల రోజుల పాటు వీరు దేశ రాజధానిలో జరిగే కార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతుందన్నారు.

నీ పాట్టనిండితే సరిపోద్దా!

మా పొట్టలు నింపవా జగనన్నా! మొరపెట్టుకున్న అంగన్వాడీలు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పెరిగిన ధరలకు తగినట్టు మా జీతాలు పెంచాలని ఈరోజు 18.వ.రోజు సమ్మెలో భాగంగా!నినాదాలు చేసి నిరవధిక నిరాహార దీక్షలు చేసిన అంగన్వాడీలు.సీఐటియు పట్టణ నాయకులు బొత్స లక్ష్మి,ప్రాజక్టు లీడర్స్ మర్రాపు అలివేలు,సాలూరు గౌరీమణిల ఆధ్వర్యంలో సమ్మె శిబిరం వద్ద నిరాహార దీక్షలు చేసారు. మా సమస్యల పరిష్కరించాలని నినాదాలు రీతిలో నినాదాలు ఇస్తూ నిరశన తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్స్ కే. రాజేశ్వరి, ఎం.గౌరీ,బి.శాంతి, ధర్మవతి అధిక సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

ఘనంగా కనకదుర్గమ్మ వారి ఉయ్యాల సేవ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెంలో శ్రీ గంగ పరదేశమ్మ భవాని భక్తుల ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి చండీయాగ మహోత్సవాలు భాగంగా గురువారం రాత్రి గంగిరెవి చెట్టు వద్ద అమ్మవారికి ఘనంగా ఉయ్యాల సేవ నిర్వహించారు. ఈ ఉయ్యాల సేవలో కాంగ్రేగుల శ్రీరామ్ కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉయ్యాల సేవ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కాంగ్రేగుల శ్రీరామ్ , మద్దాల శ్రీను,కే సుబ్బు, కే వెంకట, బీ వర, వి మహేష్, ఎం గోపి, బి ఆది, ఎం సుబ్బు, పి యుగంధర్, కే సాంబ, బి గంగాధర్, డి కుమార్, కే శంకర్రావు, ఎం నగేష్,శ్రీ గంగ పరదేశమ్మఆలయం భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో జగనన్న విద్యా దీవెన పథకం కింద 35,205 మంది విద్యార్థులకు రూ.23.28 కోట్ల లబ్ధి



విజయనగరం: జిల్లాలో జగనన్న విద్యా దీవెన పథకం కింద 35,205 మంది విద్యార్థులకు రూ.23.28 కోట్ల లబ్ధి చేకూరింది.

పశ్చిమగోదావరి జిల్లా భీమవరం బహిరంగ సభ నుంచి శుక్రవారం జగనన్న విద్యా దీవెన పథకం కింద జూలై, సెప్టెంబర్ - 2023 త్రైమాసికానికి సంబంధించి నిధులను బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో నేరుగా జమ చేసే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

కలెక్టరేట్ వి సి హాల్ నుంచి ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ అనిత, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రామానందం, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చంద్ర శేఖర్ తదితరులు వీక్షించారు. అనంతరం లబ్ధిదారులకు మెగా చెక్కును అందించారు.

జిల్లాలో జగనన్న విద్యా దీవెన పథకం కింద జూలై, సెప్టెంబర్ - 2023 త్రైమాసికానికి సంబంధించి ఎస్ సి సంక్షేమం కింద 4363 మంది కి ఎస్ టి సంక్షేమం కింద 508 మంది విద్యార్థులకు బిసి సంక్షేమం కింద 27,461 మందికి కాపు సంక్షేమం కింద 741 మందికి ఈబిసి కింద 1898 మందికి ముస్లిం మైనారిటీ కింద 202 మందికి క్రిస్టియన్ మైనారిటీ కింద 32 మంది కి మొత్తం 35,205 మందికి 23.28 కోట్ల రూపాయలను జగనన్న విద్యా దీవెన పథకం కింద పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం కబ్జిదారుల ఖాతాలలో జమ చేశారు.

తాసుబెల్లి పౌండేషన్ గౌరవ అధ్యక్షులుగా గంట్ల

- నియామక పత్రాన్ని అందజేసిన ఛైర్మన్
- సేవాతత్పరులకు భారతసేవారత్న అవార్డులు
- జనవరి 28 న సిల్వర్ జూబ్లి ఉత్సవాలు
- భవిష్యత్తులో మరింతగా సేవా కార్యక్రమాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సమాజ సేవలో 25 ఏళు పూర్తి చేసుకుంటున్న ప్రతిష్టాత్మకమైన తాసుబెల్లి పౌండేషన్ గౌరవ అధ్యక్షులుగా సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబును నియమిస్తూ పౌండేషన్ ఛైర్మన్ టి.శంకరనాయుడు ప్రకటించారు. ఇందుకు సంబంధించి నియామక ఉత్తర్వులను శుక్రవారం ఇక్కడ అక్కయ్యపాలెంలోని సంస్థ కార్యాలయంలో శ్రీనుబాబుకు ఛైర్మన్ చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ శంకరనాయుడు మాట్లాడుతూ సామాజిక సేవలో గంట్ల శ్రీనుబాబు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. సింహాచలం దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా, నేవల్ డాక్ యార్డ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడిగా, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యుడుగా,పలు దేవాలయాల, స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులుగా, అధ్యక్షులుగా నిరంతరం తన వంతు సేవలందిస్తున్నారని అందువల్లే తమ సంస్థలో భాగస్వాములు కావాలని కోరామన్నారు. ఇదిలా ఉండగా తమ సంస్థ నిరంతరము రక్తదాన శిబిరాలు,వైద్య శిబిరాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత విద్యతో పాటు అనేక సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మరో వైపు గడచిన 25 ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తమ సంస్థ సేవలను మరింత విస్తృతం చేశామన్నారు. ప్రధానంగా ప్రజలకు సేవలందించాలనే మంచి సంకల్పంతోనే ఈ సంస్థను ప్రారంభించామన్నారు. 25 ఏళ్ల పూర్తి చేసుకున్న తరుణంలో జనవరి 28న సిల్వర్ జూబ్లీ వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఆ రోజు దేశ వ్యాప్తంగా నలుమూలల సేవలందిస్తున్న సేవాతత్పరులకు భారత సేవారత్న అవార్డులు అందజేస్తున్నట్లు చెప్పారు. ఆరోజు అక్కయ్యపాలెం సాయిబాలాజీ ఫంక్షన్ హాల్ లో ఈ సిల్వర్ జూబ్లీ మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఆయా కార్యక్రమాల్లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని శంకరనాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎర్రంశెట్టి సురేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ శంకరనాయుడుకు గంట్ల శ్రీనుబాబు సింహాద్రినాథుడి చిత్రపటాన్ని బహూకరించారు. తన సేవలను గుర్తించి తనను ప్రతిష్టాత్మకమైన సంస్థకు గౌరవ అధ్యక్షులుగా నియమించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నట్లు శ్రీనుబాబు చెప్పారు. తనపై ఉంచిన నమ్మకానికి తగ్గట్లుగా తమ వంతు సేవలందించడం జరుగుతుందన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు సిపిఎం మద్దతు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విద్యాశాఖలో పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల కోసం చేస్తున్న సమ్మెకు సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నది. సమ్మెలో భాగంగా గత 10 రోజులుగా డిఇఓ కార్యాలయం వద్ద చేస్తున్న దీక్షా శిబిరాన్ని ఈ రోజు సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం సందర్శించి మద్దతు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి సమగ్ర శిక్షలో జిల్లా, మండల విద్యాశాఖ కార్యాలయంలో పని చేస్తున్న వివిధ విభాగాల కాంట్రాక్టు & ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, సి.ఆర్.పి.లు, కస్తూరిబా స్కూల్స్(కెజిబివి) టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, సిఆర్ఎంటిలు, పి.టి.ఐ.టీచర్స్, భవిత కేంద్రాలలో పనిచేస్తున్న తదితర ఉద్యోగుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం వ్యవహరిస్తుందన్నారు. రెగ్యులర్ చేస్తానన్న జగనమోహనరెడ్డి గారి హామీ అమలు చేయమని అనేక విధాలుగా విన్నవించినా ప్రభుత్వం పెడచెవిన పెట్టడం అన్యాయమన్నారు. ఏఐఎఫ్ అమలు చేయకుండా తాత్సారం చేయడం, మినిమం టైమ్ స్కేల్‌పై జీఓలు మీద జీవోలు ఇచ్చి అమలు చేయకపోవడం, ఉద్యోగ భద్రత కోసం హెల్.ఆర్ పాలసీ అమలు చేయాలన్న డిమాండ్‌ను కూడా పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు.

ఎన్నికల ముందు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని, అన్ని విధాలుగా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగుల కుటుంబాలను ఆదుకుంటామని చెప్పి ఒక్క సమస్యకు కూడా రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపలేదన్నారు. పెరిగిన నిత్యవసరాల ధరలు, రవాణా, పెట్రోల్, గ్యాస్, విద్యుత్ చార్జీలతో, పిల్లల ఫీజులు, వైద్య ఖర్చులు విపరీతంగా పెరిగి నేడు కుటుంబాలను పోషించుకోలేని స్థితిలో సమగ్ర శిక్ష ఉద్యోగులున్నారన్నారు. సమగ్రశిక్ష కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం ఉద్యోగులు విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చెయ్యాలని, హెచ్.ఆర్‌పాలసీ అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకై సమగ్ర శిక్షా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జెఏసి ఆధ్వర్యంలో ఐక్యంగా చేస్తున్న పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని, మీ పోరాటానికి అండగా వుంటామని నిలుస్తామన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి లేఖ

అరకులోయ, (విశాఖ సమాచారమ్): జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీల కు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన్న హామీలు అమలు చేయాలని, కనీస వేతనాలు 26 వేలు కు పెంచాలని ,సుప్రీంకోర్టు ఆదేశాలు అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, డ్యూటీలో ఉండి చనిపోయిన అంగన్వాడి కార్యకర్తలకు కుటుంబం లో ఒకరికి ఉపాధి ఇవ్వాలని బీమాసౌకర్యం కల్పించాలని రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న సమయంలో ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి కి పోస్ట్ కార్డు ద్వారా నేరుగా లేఖ రాసి పంపిస్తున్న టీచర్లు వెల్పేర్డు ఆందోళన నిరసనలు ముఖ్యమంత్రి దృష్టికి గట్టిగా వినిపించలేదని నేరుగా కలం పోటుతో కబురు పంపిస్తున్నాము ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కారం చేయకపోతే భవిష్యత్తులో జరిగే పోరాటానికి రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించవలసి వస్తుందని హెచ్చరిస్తున్నాము అంగన్వాడీ టీచర్స్ వెల్పేర్ లు మహిళలు పక్షపాతి అయితే వెంటనే స్పందించాలని డిమాండ్ చేయడం జరుగుతుంది.

ఈ పోస్టు కార్డు లు ప్రాసింపించిన కార్యక్రమంలో అల్లూరి జిల్లా అంగన్వాడీ అధ్యక్షురాలు డి.నాగమ్మ, పాంగి వెంకటలక్ష్మి,కొర్రా.లక్ష్మి, నిర్మల ,రాధాభారతి తదితరులు పాల్గొన్నారు.

పోడు పట్టాల మంజూరు విషయంపై ధర్నా

అరకులోయ, (విశాఖ సమాచారమ్): పోడు పట్టాలు మంజూరు విషయంలో ఫారెస్ట్ అధికారులు ఆటంకాలు చేయరాదని సిపిఎం ఆధ్వర్యంలో అరకు వ్యాలీ ఫారెస్ట్ కార్యాలయం తాసిల్దార్ కార్యాలయం లో ధర్నా నిర్వహించడం జరిగింది.

అరకువెల్లి మండలంలో 644 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ విషయంలో ఫారెస్ట్ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని తాసిల్దార్ గారు వివరణ ఇస్తున్నారు. కొత్తగా దరఖాస్తులు పెట్టుకున్న వారికి కూడా పట్టలు మంజూరు చేస్తుందని అన్నారు.అనేక దఫాలుగా సర్వే జరిగిన భూములకు పట్టాలు మాత్రం రైతులకు పూర్తిస్థాయిలో అందడం లేదు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఆదివాసి గిరిజనులకు పోడు సాగు పట్ట మంజూరు కావడం లేదు నూతన అటవీ చట్టం అమలు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది నూతన అటవీ చట్టం అమలు చేస్తే ఆదివాసి గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. ఆర్ ఓ ఎస్ ఆర్ చైర్మన్ లకు గ్రామ సభకి ,పీసా కమిటీకి ఎటువంటి సంబంధం లేకుండా అటవీ సంపద కార్పొరేట్ కంపెనీలకు అటవీ సంపద కట్టబెట్టడానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుంది .

అనేక దశాబ్దల కాలం నుండి ఆదివాసి గిరిజనుల పోరాటాల ఫలితంగా అటవీ హక్కుల చట్టం సాధించుకుంటే దానిని రోజు రోజుకి నిర్వీర్యం చేస్తూ అడవి మీద ఆదివాసి గిరిజనులకు హక్కు లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది. దరఖాస్తు పెట్టుకున ప్రతి ఒక్కరికి పోడు పట్టలు మంజూరు చేయని యెడల భవిష్యత్తులో పోరాటం తప్పదన్నారు.

ఏజెన్సీ ప్రాంతంలో ప్రజాప్రతినిధులుగా ఉండి చట్టసభల్లో మనకు జరుగుతున్న అన్యాయంపై కనీసం స్పందించకుండా పట్టలు పంపిణీ విషయంలో నిర్లక్ష్యం చేయడం సరికాదు అన్నారు.

ఫారెస్ట్ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ పట్టాలు పంపిణీ విషయంలో ఎటువంటి ఆటంకం చేయడం లేదని చెప్పి తప్పించుకుంటున్నారు. అరకువేలి మండలం బొండాం కొత్తవలస గ్రామానికి చెందిన గిరిజనులు సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వకుండా అనంతగిరి బ్లాక్ ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడం సరైనది కాదు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షులు గత్తుం బుజ్జిబాబు, సుంకర్ మెట్ట సర్పంచ్ గెమ్మెలి చిన్నబాబు,పి. నాని బాబు, సిహెచ్ గురుమూర్తి, కే .బుజ్జి బాబు, బసు బాబు,గిరిజన సంఘం నాయకులు కె.చిట్టిబాబు, సిహెచ్.కృష్ణ కుమార్ ,విజయ్, సింహాచలం నర్సమ్మ , తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 30,919 మందికి రూ.20.33కోట్ల విద్యా దీవెన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో జగనన్న విద్యాదీవెన క్రింద 30,919 మంది విద్యార్థులకు రూ.20కోట్ల 33లక్షల 16వేల 588లు విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి చెప్పారు. పేద విద్యార్థులు పెద్ద చదువులకై పూర్తి ఫీజు రీ ఎంబర్స్మెంట్ క్రింద జగనన్న విద్యా దీవెన 4వ విడత నిధుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఐటిఐ, పాలిటెక్నిక్, డీఫ్, ఇంజనీరింగ్, తదితర కోర్సులు చదివే విద్యార్థులకు 4వ విడత క్రింద జిల్లాలో బి.సి.కార్పొరేషన్ ద్వారా 27,099 మంది బి.సి,ఈబిసి, కాపు విద్యార్థులకు .17,64,09,496 రూపాయలు, ఎస్.సి సంక్షేమ శాఖ ద్వారా 3,194 మంది విద్యార్థులకు .2,33,51,626 , గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 431 మంది విద్యార్థులకు.21,30,692 రూపాయలు, మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా 195 మంది క్రిస్టియన్, ముస్లిం,మైనారిటీ విద్యార్థులకు 14,24,774 రూపాయలు మొత్తం 30 వేల 919మంది విద్యార్థులకు రూ.20 కోట్ల 33 లక్షల 16 వేల 588లను తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో జమ అవుతాయని వివరించారు.

ఈ సందర్భంగా జగనన్న విద్యా దీవెన 4వ విడత నిధుల పంపిణీ నమూనా చెక్కును తల్లులు, విద్యార్థులకు అందజేశారు.ఇదే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పశ్చిమ గోదావరి జిల్లా భీమ వరం నుండి లాంఛనంగా ప్రారంభిస్తూ 8,09,039 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరేలా రూ.584 కోట్లను బటన్ నొక్కి నేరుగా తల్లులు,విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో జమచేశారు. క్రమం తప్ప కుండా ఏ త్రైమాసికం ఫీజు ఆ త్రైమాసికం అయిన వెంటనే చెల్లిస్తూ పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లింపులు చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్య మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. నేడు అందిస్తున్న రూ.584 కోట్లతో కలిపి విద్యా దీవెన,వసతి దీవెనల క్రింద ఇప్పటివరకు రూ.18,576 కోట్లను పంపిణీ చేసినట్లు చెప్పారు.

అనకాపల్లి కలెక్టరేట్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ బి.వరాహ సత్యవతి, బీసీ సంక్షేమ శాఖ డిడి కే.రాజేశ్వరి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి అజయ్ బాబు, ఏబిసిడబ్ల్యువోలు ఏఎస్డబ్ల్యూఓలు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సంతోషిమాత ఆలయం 47వ వార్షికోత్సవం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని గవరపాలెం లో నున్న శ్రీ సంతోషిమాత అమ్మవారి ఆలయం 47వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం జై సంతోషిమాత జై అనే ఏకాహం నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుండి శనివారం ఉదయం వరకు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం జరుగుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి టి రాజ సులోచన ఆలయ అర్చకులు సరిపల్లి కామేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో , సంతోషి మాత మహిళా సంఘం, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక దిబ్బ వీధి శ్రీ సీతారామ దేవాలయం మహిళా మండలి సభ్యులు, గీతా మహిళా సంఘం కృష్ణబాబు బృందం, సత్తెమ్మ తల్లి మహిళా సంఘం, వేగి గౌరీస్ వీధి భజన బృందం, హరినాథ్ బాబా బృందం, సాయిరాం భజన బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి . ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. శనివారం వార్షికోత్సవం సందర్భంగా భారీ అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు

ఎస్.సి.ఎస్.టి.లపై అత్యాచారాలు జరగకుండా పటిష్ట చర్యలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ఎస్సీఎస్టీల పై ఎటువంటి అత్యాచారాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు.

అలాగే వారికి సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని కమిటీ సభ్యులైన అధికారులను ఆదేశించారు. గత సమావేశంలో చర్చించిన విషయాలలో చాలా అంశాలను పరిష్కరించామని తెలిపారు. ప్రస్తుత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై తదుపరి సమావేశం నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

రెవెన్యూ డివిజన్ల వారీగా ఆర్డీవోలు, డిఎస్పీలు మండల స్థాయి అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి.. ప్రజల్లో పౌర హక్కుల దినోత్సవం గురించి విస్తృత అవగాహన పెంచాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా యస్పి. కె. మురళి కృష్ణ, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, అడిషనల్ ఎస్పీ విజయ భాస్కర్, జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి, అనకాపల్లి ఆర్డీఓ చిన్ని కృష్ణ, నర్సీపట్నం ఆర్డీఓ జయరాం, అనకాపల్లి పరవాడ డీఎస్పీలు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి అజయ్ బాబు సభ్యులు డిహెచ్ఓ జి .ప్రభాకర్ రావు, విజిఆర్ఓ కే.ఇంద్రావతి, డిపిఓ ఆర్.శిరీష రాణి, ఆర్ మధుబాబు, ఎం. అప్పలరాజు ఈశ్వరరావు బి.అప్పారావు, జే.తరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిన స్వర్ణకారుని కుటుంబం

నలుగురు మృతిచెందగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అప్పుల బాధ తాళలేక ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అనకాపల్లిలో చోటుచేసుకుంది. గురువారం రాత్రి ఇక్కడ ఓ అపార్ట్మెంట్లో పురుగుల మందు తాగి భర్త భార్యతో సహా ఇద్దరు పిల్లలు మృతి చెందారు.

మరో 9 ఏళ్ల పాప కుసుమ ప్రియ ఎన్టీఆర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది.

చికిత్స పొందుతున్న కుసుమ ప్రియా ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

అయితే కొడవలి రామకృష్ణ స్వర్ణకారుడు తన భార్య మాధవి దేవి వారి పిల్లలు వేద వైష్ణవి,జాన్వి లక్ష్మి,కుసుమ ప్రియ తో కలిసి గత కొంతకాలంగా స్థానిక ఉడ్ పేట,ఫైర్ స్టేషన్ పక్కన లక్ష్మి పరదేశి అపార్ట్మెంట్ లో నివాసం ఉంటున్నట్లుగా అపార్ట్మెంట్ వాసులు తెలిపారు.

ఈ సంఘటన సమాచారం తెలుసుకున్న పట్టణ సీఐ దాడి మోహన్ రావు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.గుంటూరు తెనాలికి చెందిన రామకృష్ణ కుటుంబం రాత్రి ఆన్సులోస్సైనైడ్ వంటి విషం కలుపుకొని మృతి చెంది ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

ఈ విషయాన్ని మంగళగిరిలో ఉంటున్న రామకృష్ణ బంధువులకి సీఐ సమాచారం చేరవేశారు.

మృతులు భర్త కొడవలి రామకృష్ణ, భార్య మాధవి దేవి,పిల్లలు వేద వైష్ణవి,జాన్వి లక్ష్మి,గా పోలీసులు గుర్తించారు. పోలీసుల సమాచారం మేరకు మృతుల కుటుంబ సభ్యులు సంఘటన స్థలాన్ని చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించామని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఏపాడ సమాచారం తెలిసిన వెంటనే అనకాపల్లి మాజీ శాసనసభ్యుడు ఏలా గోవింద సత్యనారాయణ సంఘటన స్థలాన్ని సందర్శించి మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. సంఘటన వివరాలను స్వర్ణకారుల సంఘం ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రులు చికిత్స పొందుతున్న చిన్నారికి మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని కోరారు. స్వర్ణకారుడు రామకృష్ణ మృతి సందర్భంగా అనకాపల్లి స్వర్ణకారులు తమ పాపులను సంతాపం సూచకంగా మూసివేశారు.

జి.వి.యం.సి. బాల్యం అధ్యాపకులకు రెండు రోజుల శిక్షణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): డిసెంబర్ మొదటి వారంలో పాఠశాల విద్యా కమిషనర్ సురేష్ కుమార్, IAS, తన విశాఖపట్నం సందర్శనలో జి.వి.యం.సి. బాల్యం పాఠశాలలను సందర్శించి అందలి ఉపాధ్యాయులు వృత్తిపరమైన శిక్షణ లేకపోవడాన్ని గమనించి బాల్యం ఉపాధ్యాయులందరికీ శిక్షణ ఇవ్వాలని జిల్లా విద్యాధికారులకు సూచనలు ఇవ్వడం జరిగినది. అందులో భాగముగా డిసెంబర్ 29, 30 తేదీలలో రెండు రోజుల శిక్షణా కార్యక్రమం భీమిలి D.I.E.T కళాశాల నందు శిక్షణ ఇవ్వటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డైట్ ప్రిన్సిపాల్ ఎల్.సుధాకర్ మనిషి జీవితంలో బాల్యం అపూర్వమైనదని, పాఠశాలలో చేరే ముందు పిల్లల బాల్యం మరింత ప్రాముఖ్యమైనదని తెలిపారు. ఆ సమయంలో పిల్లలకు శారీరక అభివృద్ధితోపాటు భావోద్వేగ, మేధో అభివృద్ధి గురించి ఉపాధ్యాయులకు మంచి అవగాహన ఉండాలని అన్నారు. గ్రేటర్ విశాఖపట్నం పరిధిలో గల బాల్యం కేంద్రాల ఉపాధ్యాయులకు డైట్ లో రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి విద్యార్థులను కలిగిన వారు ప్రీ ప్రైమరీ పాఠశాలలైన బాల్యం కేంద్రాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు, వారికి బోధనాపరమైన శిక్షణ కూడా అవసరమని పిల్లలను అర్థం చేసుకుంటూ, అభ్యసనం చేయించడానికి శిక్షణ అవసరమని అన్నారు.

శిక్షణ కార్యక్రమాన్ని విశాఖపట్నం విద్యాశాఖ అధికారిణి ఎల్.చంద్రకళ బాల్యం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ చిన్నవాడు నేర్చుకున్న విషయాలు చివరిదాకా ఉంటాయని అటువంటి చిన్నపిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించే అవకాశం మీ అందరికీ లభించిందని దీనిని సద్వినియోగం చేసుకోవాలంటే మనం ముందుగా పిల్లల స్థాయిని బట్టి సంసిద్ధతను కలిగి ఉండాలని అన్నారు. ప్రాథమిక విద్యలో భాగంగా ఉన్న బాల్యం కేంద్రాలు బలపరిచే కార్యక్రమాన్ని చేపడతామని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ద్వారా పిల్లలకు కేంద్రానికి సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తామని అన్నారు.

విశాఖపట్నం జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ఏ.గౌరీ శంకర్రావు మాట్లాడుతూ పసి పిల్లలను అర్థం చేసుకొని వారికి మార్గం చూపవలసిన అవసరం ఉందని, వారు స్వేచ్ఛతో వారికి వారు నేర్చుకునే వాతావరణాన్ని కల్పిస్తూ ఉపాధ్యాయులు మార్గదర్శనం చేయాలని అన్నారు.

జీవీఎంసీ పరిధిలోగల 37 బాల్యం కేంద్రాల నుండి ఉపాధ్యాయులు సూపర్వైజర్లు ఈ శిక్షణకు హాజరయ్యారు. డైట్ వైస్ ప్రిన్సిపాల్ రవి, అధ్యాపకులు సిఏ.సోమయాజులు, పి.హరిణి, ఎం.మహాలక్ష్మిలు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రథమ సంస్థకు చెందిన సీనియర్ కన్సల్టెంట్ లలిత పూర్వ ప్రాథమిక విద్యలో నూతన పొరవడులపై తగు సూచనలు చేశారు.

అంగన్వాడీలు 18వ రోజు రిలే నిరాహార దీక్ష

రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): మండల తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో అంగన్వాడి కార్యకర్తలు సమ్మె చేస్తున్న విషయం తెలిసినదే.శుక్రవారం నాడు రిలే నిరాహార దీక్షకు మండలంలో పలు ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. అంగన్వాడీలు చేస్తున్న న్యాయపోరాటాన్ని ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి కనీస వేతనాలు అమలు చేయాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని, అంగన్వాడీల పోరాటానికి ఎప్పుడూ ప్రజా సంఘాల నాయకులు మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు, జి.దేముడు నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం తప్పుడు రాతలు మానుకొని, తప్పుడు ప్రచారం మానుకొని, అంగన్వాడీలకి ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం,ఆటో కార్మిక సంఘం,ముంతా కార్మిక సంఘం, ఎన్ ఏ ఓ బి కార్మిక సంఘం, వీఆర్ఏ సంఘం,యువజన సంఘం, ఆశ కార్మికులు, చేతి వృత్తి సంఘాల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. అంగన్వాడీ నాయకులు,మంగ, సుజాత, సావిత్రి, రమణమ్మ,సంతోష, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థుల గెలుపే ప్రామాణికం: విజయసాయిరెడ్డి

ఏపీలో ఎన్నికల రాజకీయం ఆసక్తికరంగా మారుతోంది. సీఎం జగన్ అభ్యర్థుల ఖరారు పైన కసరత్తు వేగవంతం చేసారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఇంఛార్జ్ లను కొన్ని నియోజకవర్గాల్లో మార్పులు చేస్తున్నారు. గెలుపే ప్రామాణికంగా..సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. సీట్లు రాని వారికి భవిష్యత్ పైన హామీ ఇస్తున్నారు. ఇదే సమయంలో సీట్లు మార్పు..కొత్త వారికి అవకాశం పై పార్టీ ముఖ్య నేత విజయ సాయిరెడ్డి కీలక వ్యాఖ్యలు చేసారు.

మార్పుల వెనుక : పార్టీ ముఖ్య నేత విజయసాయిరెడ్డి ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో పార్టీని ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. తిరుపతి, చంద్రగిరి అభ్యర్థులుగా ఇప్పటికే భూమన - చెవిరెడ్డి కుమారులకు ఖాయం చేసారు. అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పోటీ దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. నెల్లూరు రూరల్ నుంచి ఎంపీ అదాల బరిలోకి దిగనున్నారు. నెల్లూరు సిటీ నుంచి మాజీ మంత్రి అనిల్ తిరిగి పోటీ చేస్తారని చెబుతున్నా...అధికారికంగా ఖరారు చేయాల్సి ఉంది. ఇదే సమయంలో ప్రకాశం జిల్లాలో భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. ఇంఛార్జ్ ల మార్పు తొలి జాబితాలోనే ప్రకాశం జిల్లాలో సీట్లలో మార్పులను ప్రకటించారు.

గెలుపే ప్రామాణికం : మంత్రులు ఆదిమూలపు సురేష్, నాగార్జునకు సీట్లు ఖరారు చేసారు. బాలినేని, మాగుంటతో విజయ సాయిరెడ్డి సుదీర్ఘంగా చర్చలు చేసారు. తరువాత సీఎం వద్ద సమావేశం జరిగింది. ఒంగోలు ఎమ్మెల్యేగా తిరిగి బాలినేని పోటీ చేయటం ఖాయమైంది. ఎంపీగా మాగుంట శ్రీనివాసుల రెడ్డి లేదా ఆయన కుమారుడు పోటీ పైన ఇంకా నిర్ణయం జరగలేదు. గిద్దలూరు సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నా రాంబాబు వచ్చే ఎన్నికల్లో పోటీ చేయటం లేదని ప్రకటించారు. అద్దంకిలో హనిమిరెడ్డిని బరిలోకి దింపారు. దర్శి. గిద్దలూరులలో సీట్ల పైన నిర్ణయం జరిగింది. దీంతో..ఇప్పుడు సాయిరెడ్డి పార్టీలో జరుగుతున్న పరిణామాలు..అభ్యర్థుల ఎంపిక వెనుక కారణాలను వెల్లడించారు.

డిగ్రీకళాశాలకు జగనన్న విద్యా దీవెన నిధులు విడుదల

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం నక్కపల్లి డిగ్రీ కళాశాల లో విద్యార్థుల సమక్షంలో జగనన్న విద్యా దీవెన నిధులు విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్ర పటం నకు పాలాభిషేకం చేసారు ఈ కార్యక్రమంలో భాగంగా జగనన్న చిత్రపటానికి పాలాభిషేకంచేస్తున్న విద్యార్థులు నుద్దేశించి నాయకులు మాట్లాడుతూ అనుకున్న విధంగా విద్యా రంగం నకు పెద్దపీట వేస్తున్నారని పాఠశాలలో అభివృద్ధి కనపడింది అలానే కళాశాలకు అభివృద్ధి చేసి చూపుతున్నారని కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వైసీపీ సీనియర్ నాయకులు ఏసం రామకృష్ణ అన్నారు ఈయన తో పాటు వైస్ ఎంపీపీ ఈశ్వర్ రావు హరి ఎమ్ తాతారావు ఎస్ శ్రీను మణి రాజు జి గోవిందు నాని తదితరులు పాల్గొన్నారు.

పరదేశమ్మవారికి భవానిల ఆధ్వర్యంలో ఘనంగా బోనాల సమర్పణ

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): ముప్పిపాలిటీలో ఎర్రవరం గ్రామంలో భవానీ భక్తులు, అమ్మవారి భక్తుల ఆధ్వర్యంలో పరదేశమ్మ వారికి బోనాలు సమర్పించినట్లు వార్డు కౌన్సిలర్ పిట్ట సత్తిబాబు భవానీ తెలిపారు. అమ్మవారికి మార్గశిర మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు వందలాది మంది మహిళా భక్తులు అమ్మవారికి ఘనంగా బోనాలు,సారె సమర్పించారు.గ్రామంలో బోనాలు, సారెను మంగళవాయి ద్యాల నడుమ ఊరేగించి,కనకదుర్గమ్మ వారికి బోనాలు చూపించి,పరదేశమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లారు. అక్కడ ప్రత్యేక హారతులు, అమ్మవారికి అభిషేకాలు, పసుపు,కుంకుమలు సమర్పించారు. బోనాల్లో ఉన్న నైవేద్యాలను సమర్పించారు. బోనాల ఊరేగింపు సందర్భంగా మహిళలు,బాలికలు కోలాటమాడారు.ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.చీర,గాజులు,పలువురు మహిళలు అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

భక్తిశ్రద్ధలతో అమ్మవారి కుంకుమ పూజలు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో ధర్మవరం వీధిలో కొలువైయున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు ఆలయ కమిటీ సభ్యులు విశేషంగా ముత్తైదువులతో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.అర్చకులు కోటి పంతులు ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం,పూజా కార్యక్రమం అనంతరం పట్టణ ప్రజలతో సామూహిక కుంకుమ పూజలు చేయించి,వారికి తీర్థ,ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వద్ద భారీ అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

దారి ఇవ్వలేదని డ్రైవర్‌ను కత్తితో పొడిచి చంపేశాడు

ప్రస్తుత సమాజంలో చిన్నచిన్న విషయాలకే కోపగ్రస్తం, కొట్టుకోవడం చంపుకోవడం పరిపాటిగా మారింది. చిన్న విషయాలకే కోపోద్రిక్తులై ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. లేదా ప్రాణాలను తీస్తున్నారు. ఇలాంటి సంఘటనే ఇప్పుడు ఢిల్లీలో చోటుచేసుకుంది. బైకుకు దారి ఇవ్వలేదన్న కోపంతో ఓ వ్యక్తి క్యాబ్ డ్రైవర్‌ను అతి కిరాతంగా కత్తితో పొడిచి చంపేశాడు. ఈ దారుణ ఘటన దేశ రాజధానిలో చోటుచేసుకుంది.

ఢిల్లీలోని సంగం విహార్ ప్రాంతానికి చెందినవాడు మనోజ్ కుమార్. ఇతను పొట్టకూటికోసం గురుగ్రామ్‌కు వచ్చాడు. అక్కడ ఓ కంపెనీలో క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అయితే, ఎప్పటిలాగే విధుల్లో భాగంగా గురువారం సాయంత్రం మల్లియా నగర్ నుంచి ఐదుగురు ఉద్యోగులను తన క్యాబ్‌లో ఎక్కించుకున్నాడు మనోజ్. అయితే, మరో వ్యక్తి కోసం మెహ్రౌలీ ప్రాంతానికి బయలుదేరాడు. అప్పుడు రాత్రి 8.40 గంటలు అయ్యింది. ఆ సమయంలో నగరమంతా పూర్తి ట్రాఫిక్‌తో నిండి ఉంది. ఆ ట్రాఫిక్‌లో మనోజ్ కారు కూడా చిక్కుకుని ఉంది. అయితే, అదే సమయంలో బైకొపై వెళ్తున్న మరో ముగ్గురు వ్యక్తులు మనోజ్‌ను ఓవర్ టేక్ కోసం దారి ఇవ్వమని అడిగారు. అయితే ఆ ట్రాఫిక్‌లో బైక్ వెళ్లేంత గ్యాప్ లేకపోవడంతో మనోజ్ దారి ఇచ్చేందుకు ఒప్పుకోలేదు. దాంతో ఆ ముగ్గురు వ్యక్తులు మనోజ్‌తో గొడవపడ్డారు.

అనుపత్రికి వెళ్లే మార్గంలోనే చనిపోయాడు..

అయితే, ఈ గొడవ కాస్త పెద్దదిగా మారింది. దాంతో ఆ ముగ్గురి వ్యక్తుల్లో ఉన్న ఓ వ్యక్తి కత్తితో మనోజ్ ఛాతిపై పొడిచాడు. ఆ తర్వాత వారు అక్కడి నుంచి బైక్‌పై పారిపోయారు. అయితే, కత్తి దాడిలో తీవ్రంగా గాయపడిన క్యాబ్ డ్రైవర్ మనోజ్‌ను అక్కడ ఉన్నవారు వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రికి వెళ్లే మార్గంలోనే మనోజ్ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేశారు. అక్కడ ఉన్న సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా మైనర్ అయిన ఒక నిందితుడ్ని గుర్తించి అతనిని అరెస్ట్ చేశారు పోలీసులు. అయితే, మరో ఇద్దరు నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

విద్యతో విద్యార్థుల తలరాతలు మారుతాయి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో జగనన్న విద్యాదీవెన కార్యక్రమం క్రింద జూలై - సెప్టెంబర్ త్రైమాసికానికి రూ.26.76 కోట్లు విద్యార్థులు, తల్లుల జాయింట్ ఖాతాల్లో జమకానున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున పేర్కొన్నారు.

పేద విద్యార్థులు పెద్ద చదువులకై పూర్తి ఫీజు రీ ఎంబర్స్మెంట్ క్రింద 2022-23 సం.లో జగనన్న విద్యా దీవెన 4వ విడత నిధుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఉదయం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పశ్చిమ గోదావరి జిల్లా భీమ వరం నుండి లాంఛనంగా ప్రారంభిస్తూ 8,09,039 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరేలా రూ.584 కోట్లను బటన్ నొక్కి నేరుగా తల్లులు,విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో జమచేశారు. క్రమం తప్ప కుండా ఏ త్రైమాసికం ఫీజు ఆ త్రైమాసికం అయిన వెంటనే చెల్లిస్తూ పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లింపులు చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్య మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. నేడు అందిస్తున్న రూ.584 కోట్లతో కలిపి విద్యా దీవెన,వసతి దీవెనల క్రింద ఇప్పటివరకు రూ.18,576 కోట్లను పంపిణీ చేసినట్లు చెప్పారు.

జిల్లాలో కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, రాష్ట్ర రెల్లి సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ వి.మధుసూదనరావు, రాష్ట్ర యాత సంక్షేమ కార్పొరేషన్, రాష్ట్ర నగరాల సంక్షేమ కార్పొరేషన్ చైర్ పర్సన్లు పిల్లి సుజాత, పిల్లా సుజాత హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే 35,282 మంది విద్యార్థులకు గాను 32,519 మంది తల్లుల ఖాతాల్లో రూ.26,75,26,495/-లు జగనన్న విద్యా దీవెన 4వ విడత నిధులు జమకానున్నట్లు తెలిపారు.

4వ విడత క్రింద జిల్లాలో బి.సి.కార్పొరేషన్ ద్వారా 29,495 మంది బి.సి,ఈబిసి, కాపు విద్యార్థులకు గాను రూ.22,43,41,116/-లు, ఎస్.సి సంక్షేమ శాఖ ద్వారా 4,486 మంది విద్యార్థులకు రూ.3,30,39,938/-లు, గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 146 మంది విద్యార్థులకు రూ.10,74,978/-లు, మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా 1,155 మంది క్రిస్టియన్, ముస్లిం,మైనారిటీ విద్యార్థులకు రూ.90,70,463/-లు వెరసి 35,282 మంది విద్యార్థులకు రూ.26,75, 26,495/-లను తల్లులు, విద్యార్థుల ఖాతాల్లో జమ అవుతున్నట్లు వివరించారు. గత మూడు విడతల్లో 45,491 మంది బి.సి, ఈబిసి, కాపు, ఎస్.సి, ఎస్.టి, క్రిస్టియన్, ముస్లిం, మైనారిటీ విద్యార్థులకు విడుదల చేసిన రూ.102 కోట్లతో కలిపి ఇప్పటివరకు సుమారు రూ.129 కోట్ల మేర విద్యార్థులకు లబ్ధి చేకూరు తున్నట్లు కలెక్టర్ వివరించారు.

ఈ సందర్భంగా జగనన్న విద్యా దీవెన 4వ విడత నిధుల పంపిణీ నమూనా చెక్కును తల్లులు, విద్యార్థులకు అందజేశారు.

ప్రభుత్వ ఆర్థిక సాయంతో మా కష్టాలు తీరాయి...

నా పేరు గనగల్ల సంధ్య.. మా తండ్రి వెంకటరావు రోజువారీ కూలీ. మాది అప్పుఘర్ ప్రాంతం. నేను ప్రభుత్వ పాత ఐ.టి.ఐలో ఎలక్ట్రిషియన్ ద్వితీయ సం.రం చదువు తున్నాను. మా కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగాలేక మధ్య లోనే చదువు ఆగిపోవలసింది. అయితే మన ముఖ్యమంత్రి విద్య కోసం ఎంత ఖర్చయినా ప్రభుత్వమే భరిస్తుందని భరోసా ఇవ్వడంతో నా చదువు మళ్ళీ కొనసాగిందని అన్నారు.

ఈ ప్రభుత్వం విద్యకు, విద్యార్థులకు అందిస్తున్న ఆర్థిక సాయంతో నాలాంటి నిరుపేద విద్యార్థులకు ఆర్థిక భరోసా లభిస్తుందని ఆకాంక్షించారు.

ప్రభుత్వం ఇచ్చిన భరోసాతో

ప్రస్తుతం నేను ఐటిఐ చదువు తున్నానని గర్వంగా చెప్పారు. మరో లబ్ధిదారు భాజంగి థామస్ మాట్లాడుతూ నా తండ్రి రోజువారీ కూలి పని చేసుకునే ఎలక్ట్రిషియన్. మాది కంచరపాలెం ప్రాంతమని, తాను ఆనందపురం మండలం గిడిజాలలోని సాయి గణపతి పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్ ఫైనల్ ఇయర్ విద్యార్థిని అని అన్నారు. చదువుకోవాలనే ఆసక్తి ఉన్న ఆర్థిక స్థోమత లేక తల్లి దండ్రులపై ఆధారపడకుండా మాకు ఒక అండా, దండాగా నిలిచిన ముఖ్యమంత్రి అని సంతోషం వ్యక్తం చేశారు. అంతే కాకుండా పెద్ద చదువులు చదువుకోవాలనే వారికి పూర్తి స్థాయి ఫీజు అందజేస్తున్నారని అన్నారు. మెరుగైన విద్యను అందజేయడానికి అందిస్తున్న పలు విద్యా పథకాలు మాలాంటి వారికి స్ఫూర్తి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె.రామారావు , జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి కె.శ్రీదేవి, పలు కళాశాలల విద్యార్థులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

మేధస్సును సమాజఅభ్యున్నతికి ఉపయుక్తంగా నిలపాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): యువత తన మేధస్సును సమాజ అభ్యున్నతికి ఉపయుక్తంగా వినియోగించాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ అన్నారు. ఏయూ బయోకెమిస్ట్రి విభాగంలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్ బయోకెమిక 2023 ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తమ శక్తిని, కాలాన్ని, వనరులను సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తరగతిగది బోధనకు భిన్నంగా నిలచే విధంగా రెండు రోజుల వర్క్‌షాప్ విద్యార్థులకు, పరిశోధకులకు నూతన శాస్త్ర జ్ఞానాన్ని అందిస్తుందన్నారు. నూతన జ్ఞానాన్ని పొందడానికి,నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఇవి ఉపకరిస్తాయన్నారు.

సదస్సు కన్వీనర్ ఆచార్య టి.రాఘవ రావు మాట్లాడుతూ కెరియర్‌ను మలచుకోవడానికి, మరింత ప్రగతి సాధించడానికి ఇటువంటి వర్క్‌షాప్‌లు ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. ప్రయోగశాలల నైపుణ్యాలను పెంచే విధంగా వర్క్‌షాప్‌ని నిర్వహించారన్నారు. కార్యక్రమంలో సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ, బయోకెమిస్ట్రీ విభాగాధిపతి ఆచార్య పి.సుభాషిణి దేవి, హై మీడియా ప్రతినిధి జి.రాజేష్ తదితరులు ప్రసంగించారు. అనంతరం వర్క్‌షాప్‌లో పాల్గొన్న వారికి సర్టిఫికేట్లు ప్రధానం చేశారు.

ఉపమాక తిరువీధులలో ఉభయ దేవేరులతో దేవ దేవుడు

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం ఉపమాక క్షేత్రంలో ధనుర్మాస అధ్యయనోత్సవాల్లో భాగంగా శుక్రవారం పుణ్యకోటి వాహనంపై స్వామి వారు ఊరేగుతూ మాఢ వీధుల్లో భక్తులకు అపురూప దర్శనమిచ్చారు.ఉభయ దేవేరులతో కూడిన స్వామివారి ఉత్సవమూర్తిని పుణ్యకోటి వాహనంపై పుష్ప మాలలు, పట్టు పీతాంబరాలతో అలంకరించి తిరువీధి సేవ నిర్వహించారు.

పల్లకీపై గోదాదేవి అమ్మవారిని అలంకరించి తిరువీధి సేవ నిర్వహించారు.అనంతరం గోదాదేవి అమ్మవారి సన్నిధి వద్ద తిరుప్పావై పాశుర విన్నపం చేశారు.ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయి గోపాలాచార్యులు, నండూరి రాజ గోపాలాచార్యులు పూజా కార్యక్రమాలు చేసి, హారతులిచ్చారు.భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో ఆలయం సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర పరిధిలోని చినగదిలి వద్ద ఉన్న ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీలో భాగంగా శుక్రవారం ఆయన గోదాములను సందర్శించి అక్కడ పరిస్థితిని గమనించారు. వివిధ పార్టీల ప్రతినిధులతో కలిసి గోదాముల లోపల ఉన్న వీవీ ప్యాట్లను, ఇతర సామగ్రిని పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి సిబ్బందికి, అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రతా ప్రమాణాలు పాటించాలని, పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట వివిధ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

Welcome

SIKHARAM ART THEATRES

HYDERABAD. Regd. No. 416/18

Indian Soul

SWAMY VIVEKANANDA

161th Jayanthi Celebrations

Presenting

SWAMY VIVEKANANDA VISISTA PURASKAR

Swamy Vivekananda Statue Presentation

11-01-2024, on Thursday at 6.00 pm

Venue : KALASUBBA RAO KALAVEDIKA, Sri Thyagaraya Ganasabha, Chikkadpally, Hyd.

Nominations are Invited in the Fields of

Social Service - Corona Warriors - Education - NGO's

Art & CulturePolitical - Music - Dance - Instrumental

Devotional - Jyotishya - Achaka Purohith - Vasthu

Business Field & Other Activities

Last Date for Registration 05-01-2024

G. Krishna
Founder Secretary
9494523562

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక

తెలుగు బ్రాహ్మణ వధూవరుల

వివాహ పరిచయ కార్యక్రమం

విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003

తేది : 21-01-2024, (ఆదివారం)

సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 500 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు

జనహిత మ్యాట్రిమొనీ

9393949345, 8074541283

Compli

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676